ANDHRA BHOOMI ... Grams: "BHOOMI"
SECUNDERABAD, ANDHRA PRADESH Phone: Editorial—72127 Office—Three Lines—72126 Redg. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-10	4-75	5-35
మూడు నెలలకు	12-25	14-00	16-00
అర్ధ సంవత్సరానికి	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

బ్యాజువల్	24వ సెం.మీ వరకు సెం.మీ	రు 4-00
కంటాక్టు	250 సెం.మీ 12 నెలలకు	 3-00
కంపెనీ డిండర్డు కోర్టు నోటీసులు		 5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	సెం.మీ	రు 4-00
క్లాస్టిఫైడ్స్	బ్యాజువల్	రు 80/-
	కాంటాక్టు (26 ప్రింటర్స్-12 నెలలు)	రు 25/-

(సర్క్యులేషన్ 10% అదనం)
అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD
112409

సంపుటి 11 : సంచిక 268 * సికిందరాబాద్ 6—7—1971 మంగళవారం * 6 పేజీలు : 13 పైసలు

బంగ్లాదేశ్ విషయంలో నిర్ణయబాధ్యత పూర్తిగా ప్రభుత్వానికే అప్పగింత

అధికార కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం అభిప్రాయం

పాకిస్తాన్‌కు రష్యన్ ఆయుధాల సరఫరా గురించి తెలియదని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 5 [యు ఎన్. ఐ., పి టి. ఐ]

..ంగ్లాదేశ్‌ను గుర్తించాలనికాని, బంగ్లాదేశ్ విముక్తికి సైనిక చర్య గైకొనాలనికాని తొందర పెట్టడం ఉచితం కాదనీ, ఈ సమస్యపై ఎప్పుడు ఏచర్య గైకొనాలనేదానితోసహా మొత్తం నిర్ణయబాధ్యతను ప్రభుత్వానికే అప్పగించడం మంచిదని అధికార కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం అభిప్రాయపడినది

పోరాటం జరవవలసినది ప్రధానంగా బంగ్లాదేశ్ ప్రజలేనని అయితే ఆ ప్రజా ఉద్యమానికి అనుకూలంగా ఇటు మన దేశంలోను, అటు ప్రపంచంలోను ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి పాటుపడాలని కార్యవర్గ సభ్యులు అభిప్రాయపడారు

బంగ్లాదేశ్ గురించి విషయంలో తమ సహాయం రాకముందే ఒక వైఖరి తీసుకు నేట్టు తొందర పెటరాదనీ ప్రధాని ఇందిరా గాంధీ అంతకుముందు విజ్ఞప్తి చేసారు

శరణార్థులవలస పడే వ్యయ భారాన్ని తప్పించుకోవడానికని పాకిస్తాన్‌లో సంఘర్షణకు తావడాలనడం ఉచితం కాదు. ఆర్థిక కారణాలను పురస్కరించుకొని యుద్ధానికి తలపడదు... అది. అంత ముఖ్యంగా నిర్ణయించలేవిషయం కాదని ప్రధాని అన్నారు

బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటానికి అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని ప్రధాని విజ్ఞప్తి చేసారు

ప్రధాని అధ్యక్షతనే 90 నిమిషాల సేపు ఆకార్యవర్గసమావేశం నేడు ఇక్కడ జరిగినది.

పార్టీ కార్యకర్తలలో ఒకరైన శ్రీ కృష్ణకాంత్ మినహా చర్చలో పాల్గొన్న మిగతా సభ్యులందరూ ప్రభుత్వాన్ని తొందర పెట్టరాదనే అభిప్రాయపడ్డారు.

పాకిస్తాన్‌కు రష్యాఆయుధాలు సరఫరా చేసినట్టు వచ్చిన వార్తను ఒక సభ్యుడు వస్తావించగా, "అటువంటి సమాచారం ఏమీ అందలేదని" ప్రధాని చెప్పారు

రాజకీయ వ్యవహారాల పై చర్చలు జరపడానికి ఢిల్లీ రానున్న నిక్సన్ సలహాదారు హెన్రీ కిసింగర్‌ను సాయుధ బలాల ప్రధానాధికారితో సమావేశం కానివ్వరాదనే కృష్ణకాంత్ సూచనకు ప్రధాని అంగీకరించారు.

సరిహద్దు ప్రాంతాలలో నిస్సహాయంగా పర్యటించాలనీ ఆ సందర్భంలో అవామీ లీగ్ నాయకులతో మాటాడాలనీ. భారత దేశం జోక్యం చేసుకోవడం తమకు ఏ మాత్రం సమ్మతం కాదనీ పశ్చిమ పాకిస్తాన్ సైనిక చర్యకు తాము ఎంత వ్యతిరేకమో దానికి అంతేనని అవామీలీగ్ నాయకులతో కనతో అన్నట్టు అంతకు ముందు శ్రీమతి ముకుల్ బెనర్జీ చెప్పారు.

పాకిస్తాన్‌కు రష్యన్ ఆయుధాల సరఫరా వార్తల ఖండన

న్యూఢిల్లీ, జూలై 5 (యు. ఎన్. ఐ)

తూర్పు బెంగాల్‌పై పాక్ సైన్యాలు జరిపే పోరాటం ప్రారంభించినప్పటినుండి పాకిస్తాన్‌కు ఎగుమతి అయిన సామగ్రిని సోవియట్ రష్యా సరఫరా చేయలేదని సోవియట్ రాయబారి నికోలై పెగొవ్ నేడు మన విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ టి ఎన్ కౌల్‌ను కలసి స్పష్టంగా చెప్పారు

పాక్ సైన్యాల దాడి ప్రారంభమైన తరువాత పాకిస్తాన్‌కు సోవియట్ ఆయుధాల సరఫరా సాగుతున్నదనికి ఢిల్లీకి చేరిందన. ఒక పత్రిక విన్న ప్రచురించిన వార్తను పురస్కరించుకొని. సోవియట్ రాయబారి పెవిధంగా ప్రకటించారు

ఈ వార్త ఒట్ట కట్టుకద అని దురుద్దేశంతో కల్పించినదనీ ఆయన అన్నారు.

మన సరిహద్దు దళాలపై పాక్ సేనల కాల్పులు

కలకత్తా, జూలై 5 (యు ఎన్ ఐ)

పశ్చిమ బెంగాల్ జిల్లా పరగణాల జిల్లాలోని పత్రసోర వద్ద గల సరిహద్దు భద్రతాదళంపై పాక్ సైనికులు నేటి ఉదయం కాల్పులు జరిపినట్టు సమాచారం అందినది

మన దళాలు ఎదురు కాల్పులు జరిపారు మన వైపునకేమీ జరగ్గష్టం సంభవించలేదు. మొత్తం పదినిమిషాల సేపు కాల్పులు సాగాయి

కూచ్‌బీహార్ జిల్లా గిరిల్ దాపద కూడా నిన్న ఇదేవిధంగా పాక్ సైనికులు కాల్పులు జరిపారు అక్కడ కూడా జననష్టమేమీ సంభవించలేదు

పాకిస్తాన్‌కు రష్యన్ ఆయుధాల సరఫరా వార్తల ఖండన

న్యూఢిల్లీ, జూలై 5 (యు. ఎన్. ఐ)

తూర్పు బెంగాల్ నుండి భారత దేశానికి వచ్చి తలదాచుకున్న పశ్చిమ పాకిస్తానీలకు సంబంధించిన సహ మానవ కారుణ్య పాతపడికపై పాకిస్తాన్‌కు అందచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని పాకిస్తాన్ జైళ్లలో మగ్గుతున్న 250 మంది భారతీయుల సమాచారాన్ని అంతర్జాతీయ సంస్థలు న్యాయ సూత్రాలకు అనుసరించి పాకిస్తాన్ భారత దేశానికి అందచేయాలని అధికార వర్గాలు నేడు సూచించాయి.

తూర్పు పాకిస్తాన్ కలోలాల సందర్భంగా భారత దేశానికి వచ్చిన పలువురు పాకిస్తాన్ అధికారులు వర్తకులు తమకు తోటల యజమానులను స్వదేశానికి వెళ్ళనివ్వడంలేదని పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం గత శుక్రవారం చేసిన ప్రకటనపై భారత అధికార వర్గాలు పై విధంగా స్పందించాయి

పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం డైరెక్టర్ జనరల్ అఫాబ్ అహ్మద్ ఖాన్ ఇస్లామాబాద్‌లోని భారత ఉపహైకమిషనర్‌తో ఇటీవల ఈ విషయమై మాట్లాడినారు

భారతదేశంలోకల తూర్పు పాకిస్తానీలను స్వదేశానికి తరలించే విషయమై సయత్నించవలసినదిగా సమితి కాంతిశేఖర వ్యవహారాల హైకమిషనర్ సర్రుద్దీన్ ఆగాఖానిను తన మిత్రదేశాలను పాకిస్తాన్ కోరినది

పాకిస్తాన్ భారతదేశంలో కల మొత్తం 81మంది పశ్చిమ పాకిస్తానీల తోసమే ఆతురత చూపుతున్నదని లక్షలకొలదిగా భారతదేశానికి వచ్చిన తూర్పు బెంగాలీల కోసం కాదని భారత అధికారవర్గాలు వ్యాఖ్యానించాయి

వివిధ పాకిస్తానీ జైళ్ళలో దాదాపు 250మంది భారత జాతీయులు నిర్బంధంలో ఉన్నారు వారినిగురించి పాకిస్తాన్ భారత ప్రభుత్వానికి ఎటువంటి సమాచారం ఇవ్వలేదు వారు ఎటిసేరాలను చేసినది తెలపలేదు ఈ సందర్భంగా భారతదేశం పాకిస్తానీకు పెక్కు పర్యాయాలు అభ్యర్థనలు చేసినా సమాధానం ఇవ్వలేదు

బంగ్లాదేశ్‌లో విప్లవం ప్రారంభమైన తర్వాత పాకిస్తాన్ కొందరు జర్నలిస్టులను అపహరించుకొని వెళ్ళింది. వారిని గురించి ఎటి సమాచారాన్ని ఇవ్వడంలేదు. పాకిస్తానీ వీరినిగురించి సమాచారాన్ని ఇవ్వాలి ఈ పురి వ్యవహారాన్ని మానవకారుణ్య భావంతో ఆలోచించాలి అని భారతీయ వర్గాలు సూచించాయి

ఆగస్టు 9న నూతన సోషలిస్టుపార్టీ అవతరించే అవకాశం

పి. ఎస్ పి అధ్యక్షుని ప్రకటన

పాట్నా, జూలై 5 (పిటిఐ)

ఎస్ ఎస్ పి, పి ఎస్ పి ల విలీనీకరణ ద్వారా నూతనంగా రూపొందనున్న సోషలిస్టు పార్టీ. బులందర్ పరిషత్‌లో ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభ విలీనీకరణ ఒప్పందాన్ని ధృవీకరించిన అనంతరం ఆగస్టు 9న అవతరించగలదు.

నూతన పార్టీలో బహుశా ఐ ఎన్. పి. కూడా చేరగలదు పి ఎస్. పి జాతీయ మహాసభ ఆగస్టు మొదటి వారంలో జరుగనున్నది

నేడు ఉదయం ఇక్కడ జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో పి ఎస్ పి అధ్యక్షులు శ్రీ ఎన్. జి గోరే ఈ విషయాన్ని ఒక టంచారు నూతన సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం మొదటిసమావేశం న్యూఢిల్లీలో ఆగస్టు 9 న జరగవచ్చునని ఆయన అన్నారు.

నూతన సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఎన్నికయ్యేవరకు ఉభయ సోషలిస్టు పార్టీల జాతీయ కార్యవర్గాలు కలసి సోషలిస్టుపార్టీ కార్యవర్గంగా వ్యవహరిస్తాయని ఐ ఎన్ పి తూడాచరిత దాని కార్యవర్గాన్ని కూడా ఇందులో చేర్చుకుంటారని ఆయన వివరించారు

రిపబ్లికన్ పార్టీ చేరదట

బెంగుళూర్, జూలై 5 (పిటిఐ)

నూతనంగా ఏర్పడబోయే సోషలిస్టు పార్టీలో తమ పార్టీ విలీనమయ్యే ఆలోచనేదీ భారత రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు శ్రీ బి డి ఖోబ్రగేడ్ నేడు తోసిపుచ్చారు

ఇక్కడొక పత్రికాగోష్ఠిలో ప్రసంగించారు శ్రీ ఖోబ్రగేడ్ దేశంలో నిజామవసరమైన సమాన్య ఏర్పాటులని తమపార్టీ కాంక్షిస్తున్నది కాని విలీనీకరణాన్ని కాదని స్పష్టం చేశారు.

యు.పి.చక్కెరమిల్లుల స్వాధీనం ఆర్డినెన్స్ అమలు నిలిపివేత

అలహాబాద్, జూలై 5 (పిటిఐ)

ఉత్తర ప్రదేశ్ చక్కెర మిలుల (స్వాధీనం) ఆర్డినెన్స్ అమలును నిలిపివేస్తూ అలహాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు ఉత్తర్వు జారీచేసినది రాంపూర్‌కు చెందిన రిజా బులందీ చక్కెర ఫ్యాక్టరీ యజమానులు పెట్టుకున్న దరఖాస్తును పరిస్కరించుకుని కోర్టు ఈ ఉత్తర్వు జారీ చేసినది

ఈ ఆర్డినెన్స్ ననుసరించి రాష్ట్రప్రభుత్వం ఉత్తర ప్రదేశ్‌లోని చక్కెర మిలులను స్వాధీన పరచుకున్నది ఈ అంశం కేంద్ర జాబితాలోనిది గనుక దీనిని గురించి శాసనం చేసే అధికారం రాష్ట్రప్రభుత్వానికి లేదని దరఖాస్తుదారు. వాదం కోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసి సెప్టెంబర్ 6వ తేదీని విచారణకు నిరయించినది

8వ తేదీన రాజస్థాన్ కొత్త నాయకుని ఎన్నిక

లెజిస్లేచర్ పార్టీకి పూర్తి స్వేచ్ఛ నిస్తూ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 5 (పిటిఐ యు ఎన్ ఐ)

రాజస్థాన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇవ్వడానికి శ్రీ సుఖాడియాకు కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నేడు అనుమతి ఇచ్చినది కొత్తనాయకున్ని ఎన్నుకొనడానికి శాసన సభలోని కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ స్వేచ్ఛ ఇవ్వాలని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించుకొన్నది

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి సంజీవయ్య హైదరాబాద్‌లో ఉన్నందువల ప్రధాని ఇందిరాగాంధీ పార్లమెంటరీబోర్డు సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ సుఖాడియా పదివేకోట్ల తరతాలం రాజస్థాన్ ముఖ్యమంత్రిగా కొనసాగినారు

గరిగి ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడా నికి కొందరి పేరును ఈ సమావేశంలో సూచించినప్పటికీ ఈ విషయంలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి సంపూర్ణమైన స్వేచ్ఛ ఇవ్వాలని నిర్ణయించారని సమావేశం ముగిసిన తరువాత ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ డి శర్మ పత్రికా విలేకరులకు చెప్పారు

ప్రధానిని సంప్రదించిన అంతరం శ్రీ సుఖాడియా సూచించిన వారెవరి నయినా నాయకుడుగా ఎన్నుకొనడానికి లెజిస్లేచర్ పార్టీ సిద్ధంగా ఉన్నదని తెలిసినట్టు ఆయన చెప్పారు

ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థులుగా వస్తావించిన పేర్లలో సుఖాడియాకు అత్యధిక విశ్వాస పాత్రుడైన హరిదేవ్ జోషీ శ్రీ శోభారామ్ శ్రీ పరుసరాదాస్ మాథుర్. శ్రీ దామోదరలాల్ వ్యాస్, కేంద్ర హోమ్‌శాఖ సహాయమంత్రి శ్రీ రామ్‌నివాస్ మిర్దా. కేంద్ర మంత్రి శ్రీ రాజబహదూర్ ముఖ్యులు.

రాజస్థాన్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఈవేళ సాయంత్రం తేదీన జైపూర్‌లో జరుగుతుంది

చిట్ ఫండ్ చట్టం ఈ నెల నుండి అమలు

హైదరాబాద్, జూలై 5

ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ చట్టం జూలై ఒకటవ తేదీనుండి అమలులోకి వచ్చినది రిజిస్ట్రేషన్ ఇనస్పెక్టర్ జనరల్ చిట్స్ డైరెక్టర్‌గా నియమితులైనారు కిలారి రజిస్టార్లు సబ్ రిజిస్ట్రార్లు, ఇనస్పెక్టింగ్ ఆఫీసర్లుగా, రిజిస్ట్రార్లుగా వ్యవహరిస్తారు.

భద్రతాదళంపై నాగాల కాల్పులు

కంపాలి, జూలై 5 (పిటిఐ)

కాల్పులవిరమణ ఒప్పందాన్ని అమలు పరచవలసిన పొంగంలో నాగావిద్రోహులు హఠాత్తుగా భద్రతాదళంపై విచ్చల కాల్పులు జరిపారు

ఉదయపూర్ జిల్లాలో జరిగిన ఆ సంఘటనలో మహారాష్ట్రతోసహా నలుగురు సైనికులు తీవ్రంగా గాయపడారు.

ఉదయగిరి వద్ద జరిపిన ఎదురు కాల్పులు జరిగిన అనంతరం నాగావిద్రోహులు విచ్చలవిడి తప్పుకున్నట్టు అధికారికంగా సమాచారం అందినది

ఆ పొంగానికి అదనపుబలాలను పంపించారు

గత మేలలో ఒక సంప్రదాయేతరంగా అజాత సైనిక నాయకుడు ఆకోలి మృతి చెందినందుకు ప్రతీకారచర్యగా ప్రకోపనిమిత్తం నాగావిద్రోహులు పలు ప్రత్యేక దళాలను ఏర్పాటుచేసుకున్నట్లు మరో వార్త అందినది

నాగావిద్రోహులు గ్రామాలలో ప్రవేశించి ప్రజలను బెదిరించి డబ్బు ఆహార పదార్థాలు కైవశంచేసుకొంటున్నట్టుకూడా తెలిసినది

కేరళ మంత్రివర్గంలో కాంగ్రెస్‌చే సమస్యపై చర్చలు వాయిదా

న్యూఢిల్లీ, జూలై 5 (యు. ఎన్. ఐ)

కేరళలో అచ్యుతమేనన్ నాయకత్వంగల మిశ్రమ మంత్రివర్గంలో కాంగ్రెసుపాలు చేరడమా లేదా అనే విషయాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నేడు చర్చించకుండా వాయిదా వేసింది.

కేరళ పదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విశ్వనాథన్ అస్వస్థులుగా ఉన్నందున ఆయన లేనిదే ఈ సమస్యపై చర్చప్రయోజనకరంగా ఉండదని భావించి వాయిదా వేసినట్టు పార్టీ కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ యాదవ్ పత్రికా విలేకరులకు వివరించారు.

పలువురు పాకిస్తానీలను అటకాయించి ఉంచినట్టు భారతదేశంపై ఆరోపణ

న్యూఢిల్లీ, జూలై 5 (యు ఎన్.ఐ)

తూర్పు బంగాల్ నుండి భారత దేశానికి వచ్చి తలదాచుకున్న పశ్చిమ పాకిస్తానీలకు సంబంధించిన సహ మానవ కారుణ్య పాతపడికపై పాకిస్తాన్‌కు అందచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని పాకిస్తాన్ జైళ్లలో మగ్గుతున్న 250 మంది భారతీయుల సమాచారాన్ని అంతర్జాతీయ సంస్థలు న్యాయ సూత్రాలకు అనుసరించి పాకిస్తాన్ భారత దేశానికి అందచేయాలని అధికార వర్గాలు నేడు సూచించాయి.

తూర్పు పాకిస్తాన్ కలోలాల సందర్భంగా భారత దేశానికి వచ్చిన పలువురు పాకిస్తాన్ అధికారులు వర్తకులు తమకు తోటల యజమానులను స్వదేశానికి వెళ్ళనివ్వడంలేదని పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం గత శుక్రవారం చేసిన ప్రకటనపై భారత అధికార వర్గాలు పై విధంగా స్పందించాయి

పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం డైరెక్టర్ జనరల్ అఫాబ్ అహ్మద్ ఖాన్ ఇస్లామాబాద్‌లోని భారత ఉపహైకమిషనర్‌తో ఇటీవల ఈ విషయమై మాట్లాడినారు

భారతదేశంలోకల తూర్పు పాకిస్తానీలను స్వదేశానికి తరలించే విషయమై సయత్నించవలసినదిగా సమితి కాంతిశేఖర వ్యవహారాల హైకమిషనర్ సర్రుద్దీన్ ఆగాఖానిను తన మిత్రదేశాలను పాకిస్తాన్ కోరినది

పాకిస్తాన్ భారతదేశంలో కల మొత్తం 81మంది పశ్చిమ పాకిస్తానీల తోసమే ఆతురత చూపుతున్నదని లక్షలకొలదిగా భారతదేశానికి వచ్చిన తూర్పు బెంగాలీల కోసం కాదని భారత అధికారవర్గాలు వ్యాఖ్యానించాయి

వివిధ పాకిస్తానీ జైళ్ళలో దాదాపు 250మంది భారత జాతీయులు నిర్బంధంలో ఉన్నారు వారినిగురించి పాకిస్తాన్ భారత ప్రభుత్వానికి ఎటివంటి సమాచారం ఇవ్వలేదు వారు ఎటిసేరాలను చేసినది తెలపలేదు ఈ సందర్భంగా భారతదేశం పాకిస్తానీకు పెక్కు పర్యాయాలు అభ్యర్థనలు చేసినా సమాధానం ఇవ్వలేదు

బంగ్లాదేశ్‌లో విప్లవం ప్రారంభమైన తర్వాత పాకిస్తాన్ కొందరు జర్నలిస్టులను అపహరించుకొని వెళ్ళింది. వారిని గురించి ఎటి సమాచారాన్ని ఇవ్వడంలేదు. పాకిస్తానీ వీరినిగురించి సమాచారాన్ని ఇవ్వాలి ఈ పురి వ్యవహారాన్ని మానవకారుణ్య భావంతో ఆలోచించాలి అని భారతీయ వర్గాలు సూచించాయి

అభివృద్ధి కార్యక్రమాల శీఘ్రతర ఆచరణ

మంత్రివర్గ సహచరులకు ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, జూలై 5 (యు ఎన్ ఐ)

కాంగ్రెస్ పార్టీపై పలలు పెట్టుకున్న ఆశలు నిజం కావాలంటే. అభివృద్ధి పథకాలను శీఘ్రగతిన అమలుజరుపుచేయడానికై మంత్రులు స్వయంగా పూనుకొని తగు కార్యక్రమాలు చేపట్టాలని ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు శ్రీమతి ఇందిరాగాంధీ నేడు తన మంత్రివర్గంలోని సహాయ మంత్రులు ఉపమంత్రులతో ఇష్టాగోష్ఠిగా మాటాడుతూ పైకోర్కెను వ్యక్తంచేసారు

రబ్బరు దిగుమతికై ఈయేడాది లైసెన్సుల సలుపుదల

న్యూఢిల్లీ, జూలై 5 (పిటిఐ)

మన దేశంలో రబ్బరు ఉత్పత్తి విపరీతంగా పెరిగి నిల్వలు పేరుకొని పోయిన దృష్ట్యా ఈసంవత్సరం రబ్బరుదిగుమతికై లైసెన్సులు ఇవ్వడంలేదని విదేశీవాణిజ్య శాఖ ఉపమంత్రి శ్రీ ఏ సి జార్జి నేడు లోక్‌సభలో ప్రకటించారు

శ్రీ జార్జి తన శాఖ బడ్జెట్ పద్దులపై సాగుతున్న చర్చలో జోక్యం చేసుకొని పైవిధంగా ప్రకటించారు

ఎగుమతుల అభివృద్ధికై విదేశీవాణిజ్య మంత్రిత్వ శాఖ గణనీయమైనకృషి చేసిందని పెక్కుమందిసభ్యులు ప్రశంసించారు.

జెనీవా ఒడంబడికను భగ్నం చేయడానికి అమెరికా యత్నం

దక్షిణ వియత్నామ్‌కు 1954 లోనే సహాయం ప్రారంభించినట్టు న్యూయార్క్ టైమ్స్ వెల్లడి

న్యూయార్క్, జూలై 5 (ఏపి)

జెనీవా ఒడంబడికతో వియత్నామ్‌లో ప్రెంచిపాలన అంతంకావడం 'విపత్కర' పరిణామంగా ఇనన్‌హోవర్ ప్రభుత్వం పరిగణించినదని న్యూయార్క్ టైమ్స్ పత్రిక తెలిపినది.

వియత్నామ్ యుద్ధహస్యాలపై నేడు ఆప్రత్రిక అఖండ్యాసం ప్రచురించినది దీనితో మొత్తం తొమ్మిది వ్యాసాలను న్యూయార్క్ టైమ్స్ ప్రచురించినది

ఆపరిణామంతో తీవ్రమైన ఆందోళనకుగురియై ఉత్తర వియత్నామ్‌లో రహస్యంగా ప్రవేశించి పోరాటం ప్రారంభించడానికి అమెరికా ఏజెంటులనుకూడా పంపినదని ఆపత్రిక తెలిపినది

జెనీవా ఒడంబడికను భగ్నం చేసే విధంగా సైగాన్ ప్రభుత్వానికి తోడ్పడా అని అమెరికా నిర్ణయించినది 1954లో జెనీవా ఒడంబడిక కుదరగానే దక్షిణ వియత్నామ్‌కు ఆర్థిక సైనికసహాయం అందజేయాలని ఇనన్‌హోవర్ ప్రభుత్వం ఉద్యమ చేసినది. తద్వారా అంతవరకు ఉన్న ఫ్రెంచి సలహాదారులస్థానే ఇక దానితో అమెరికన్ సలహాదారులు వియత్నామ్‌లో ప్రవేశించారని ఆపత్రిక తెలిపినది

యుద్ధరహస్యాలను దాచిపెటడంవల అమెరికా నాయకత్వానికి ప్రజలలో నమ్మకంలేదని తలపున్నదని సెనేట్ సభ్యుడు మైక్ గావెల్ టెలివిజన్‌లో ప్రసంగిస్తూ విమర్శించారు

ఇరాన్‌నుండి ఇద్దరు బ్రిటిష్ దౌత్య ఉద్యోగుల బహిష్కరణ

బాగాద్, జూలై 5 (రాయిటర్)

గూఢచారులతో సంబంధాలు పెటుకున్నారనే ఆరోపణపై 24 గంటలలోగా ఇరాన్‌నుండి వెళ్ళిపోవాలని బ్రిటిష్ దౌత్యోద్యోగులకు ఇరాన్ ప్రభుత్వం నేడు ఉత్తర్వు చేసినది.

ప్రధాని ఇందిరకు సాదత్ లేఖ

న్యూఢిల్లీ, జూలై 5 (యుఎన్ ఐ)

అరబ్ రిపబ్లిక్ దౌత్య ప్రతినిధి అమీన్ హిల్మీ నేడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నారు.

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు అన్వర్ సాదత్‌నుండి తాను తెచ్చిన సందేశాన్ని ఆయన ప్రధానికి అందచేసినట్టు తెలస్తోంది.

స్వీస్ సహాయందా రాధాకాలోని దౌత్యసిబ్బంది తరలించే అవకాశం

ఉపమంత్రి సురేంద్రపాల్ సింగ్ ఆశాభావం

న్యూఢిల్లీ, జూలై 5 (యు.ఎన్ ఐ)

భారత దేశంలోని స్విస్ రాయబారి సమక్షంలో కలకత్తాలోని పాకిస్తాన్ మాజీ డిప్యూటీ హైకమిషనర్ మెహది హసూద్, కలకత్తాలోని బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధి హుసేన్ అలీ, భారత ప్రభుత్వ ప్రతినిధి త్వరలో సమావేశమవుతారు

నేడు లోక్‌సభ ప్రశ్నల సమయంలో విదేశ వ్యవహారాల ఉపమంత్రి సురేంద్ర పాల్‌సింగ్ ఈ సమాచారాన్ని వెల్లడి చేశారు కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటి హైకమిషన్ కార్యాలయంలో ఇనిచేసి ఇప్పుడు బంగ్లాదేశ్ ప్రభుత్వంపట్ల విధేయులుగాఉన్న ఉద్యోగులను సీస్ ప్రతినిధి ప్రశ్నించారని అభిప్రాయాన్ని గమనించారు

ఈ విధంగా కలకత్తాలోనిఉపయదేశాల దౌత్య ప్రతినిధులను సిబ్బందిని ఉపసంహరించుకొనడానికి పరిస్థితి ఏర్పడగలదని సురేంద్రపాల్‌సింగ్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

దాస్‌చౌదరి వేసిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ పాకిస్తాన్ సైనికాధికారులు తూర్పు బెంగాల్‌లో మానవత్వానికి వ్యతిరేకంగా జరిపిన రాక్షసచర్యలను విచారించడానికి అంతర్జాతీయ న్యాయవేత్తలు ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని బ్రిటిష్ వారు మంటు సభ్యుడు ఒకరు సూచించారని సురేంద్రసింగ్ తలపారు ఈసలహాను అమలు పరచడానికి ప్రభుత్వం ఏమి చేస్తున్నదని ఆయన ప్రశ్నించగా ప్రభుత్వానికి ఇటి సలహాలు చురుకొన్న ఆలోచనయని తానని పరిశీలిస్తున్నామని స్వరణ్ సింగ్ అన్నారు.

బంగ్లాదేశ్ సమస్యను ఐక్యరాజ్య సమితిలో చర్చకు తీసినదే ప్రయోజనం లేదని కూడా విదేశాంగమంత్రి అన్నారు భారత దేశం ఈసందర్భంగా ఇతర దేశాల ప్రభుత్వాలతో సంప్రతింపు తున్నదని ఆయన అన్నారు

ఇక్కడికి అందుతున్న సమాచారాన్ని బట్టి ఢాకాలోని దౌత్యసిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తేలుతున్నదని ఢాకాలోని భారత మాజీ డిప్యూటి హైకమిషనర్ సేన్ గుప్త ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషనర్‌తో మాటాడుటానికి టెలిఫోన్ సౌకర్యం కలదని చిట్టిబాబు (డి.ఎం.కె)కు సురేంద్రపాల్ సింగ్ తెలిపారు.

బీహార్‌లో నగరాలలో ఆస్తిపై గరిష్ఠ పరిమితి

న్యూఢిల్లీ జూలై 5 (యు. ఎన్ ఐ)

బీహార్‌లో భూకమతాల గరిష్ఠ పరిమితిని మరింత తగ్గించాలనీ, నగరాలు పట్టణాలలోని ఆస్తిపై కూడా పరిమితి విధించాలనీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

బీహార్ రెవెన్యూ మంత్రి శ్రీ చంద్రశేఖర్‌సింగ్ నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ఈ విషయం వెల్లడించారు.

ఈ నిర్ణయాల అమలు సాధ్యాసాధ్యాలను గురించి పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ రాష్ట్రంగంలో ప్రాథమికపాఠశాలల నవరణలకు తగినట్లుగా ఆమోదిస్తారని తాను ఆశిస్తున్నాను కాబట్టి ఈ నిర్ణయాల అమలు విషయంలో నందే హాలకు ఆస్కారంలేదని అన్నారు

ఈ సంస్కరణల అమలుకై నష్టపరిహారం నామ మాత్రంగానే చెల్లించాల్సి ఉంటుందనే అభిప్రాయంతో తదుపరి చర్యలను రాష్ట్ర ప్రభుత్వం దైకొంటున్నది.

బంగ్లాదేశ్ గుర్తింపు ఉద్యమంలో తోడ్పాటుకు ఇతరపార్టీతో చర్చలు

జనసంఘ అధ్యక్షులు వాజపేయి ప్రకటన

ఉదయపూర్, జూలై 5 (పిటిఐ)

బంగ్లాదేశ్ గుర్తింపు అధ్యక్షతతో ఆగస్టు 1 నుండి ప్రారంభంకానున్న ఉద్యమంలో పాల్గొనవలసిందిగా అఖిల సంచరానికి త్వరలో తాను కూడా ప్రతిపక్షాల నాయకులను కలసుకొనగలనని భారతీయ జనసంఘ అధ్యక్షులు శ్రీ అటల్‌బిహారీ వాజపేయి నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు.

ఉద్యమ లక్ష్యం పశ్చిమపాకిస్తాన్ కబంధ హస్తాలనుండి బంగ్లాదేశ్ విషయంలో గట్టి నిర్ణయం తీసుకోవడానికి అవకాశం కలిగిన బలాన్ని సమకూర్చడమే ఉద్యమం అని శ్రీ వాజపేయి స్పష్టీకరించారు.

ఉద్యమం శాంతియుతంగా ఉండగలదని. జనసంఘ కార్యకర్తలు ఉద్యమంగా ఆగస్టు ఒకటి నుండి పార్లమెంటు శీతాకాలం ముందు సత్యాగ్రహాలను ఉల్లంఘించగలరని కార్యక్రమానికి తోడు ఢిల్లీలోనే భారీ యెత్తున ప్రదర్శనకూడా జరగగలదని ఆయన తెలియజేశారు

దేశం మొత్తంనుండి సుమారు రెండు లక్షల మంది సమ కార్యకర్తలు ప్రదర్శనలో పాల్గొంటారని ఆయన తెలిపారు

ఆగస్టు 12 తర్వాత సంఘ కార్యవర్గం తిరిగి సమావేశమై ముందు గైకొనవలసిన చర్యను నిరయించుకుంటుంది

ఉద్యమంలో పాల్గొనవలసిందిగా కోరడానికి ముస్లింలీగ్ నాయకులను కలసుకోవడంలో అర్థంలేదని ఆయన

పంచాంగం

మంగళవారం, జూలై 6

స్వస్తి శ్రీ శాంధ్రభాన విరోధికృత్ నామసంవత్సర ఆషాఢ శుక్ల ప్రతిపదా రాత్రి గం. 6-10 నిముల వరకు తర్వాత దశమీ తృతీయ రాత్రి గం. 12-48 నిముల వరకు. తర్వాత మూల నక్షత్రం ఉదయం గం. 8-18 నిముల తుంది గం. 7-44 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయం ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, పెళ్ళుకులేవనకూ శ్రీకారంగ సంబంధవిషయములకూ, వ్యాపారసంబంధ విషయములకూ గృహారంభ యందు మార్పులకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, పెళ్ళుకులేవనకూ, బహిరంగ సభలకూ శుభము

వ్యాపార రంగం;- సందిగ్ధంగానుండును. యథాతథముగానుండును కూలెత్తు కూలెగింపులు ప్రతి శనివార, స్థిరులు. షేర్లు రర హెచ్చును.

ఆంధ్రభూమి

మంగళవారం, 6 జూలై 1971

పరీక్ష ప్రజలకు కాదు—పాలకులకు

కాంతిశీకుల మహాప్రవాహం దేశ జనావళికి పరీక్ష అన్నారు శ్రీమతి గాంధీ:- ప్రతి పరీక్షా జాతికి బలాన్ని స్తుందన్నారు. వచ్చివడిన సమస్యద్వారా సంక్రమించే అధికబలంతో, జాతి జనావళి పరిస్థితిని ధీమాగా ఎదుర్కొంటారన్నారు;- కాంతిశీకుల బాధలకు ఉపశమనం కలిగిస్తారన్నారు;- ఆ విషయంలో తనకు విశ్వాసం ఉందన్నారు.

పరీక్ష ప్రజలకా?- లేక పరిపాలకులకా?— సమస్యను తెచ్చి పెట్టింది పరిపాలకులు:- ప్రజలు విధిలేక భరిస్తున్నారు;- అంతేగాని సమస్యకు దేశ ప్రజలు స్వాగతం చెప్పలేదు;- జాతి జనుల అభిమానాన్ని ముందుగా తెలుసుకున్నదెవరు?- కేంద్ర ప్రభుత్వమే దేశాన్ని పరీక్షకు పెడుతున్నది- యిలాంటి పరీక్షలు జాతీయ జీవనాన్ని అన్నివిధాలా నీరసపరుస్తాయి:- బలం చేకూర్చడమేమిటి?

పరిపాలకుల దక్షతకూ, రాజ్యతంత్ర ప్రతిభకూ, ఇది పరీక్షా సమయం

దేశ ప్రజలు ఇవాళ రెండు సమస్యలను ఎదుర్కొంటున్నారు;- కాంతిశీకుల ప్రవాహం ఒక సమస్య:- ముందు ఆలోచన లేకుండా, సమస్యను మొదట మనంగా ఆహ్వానించి, ఇప్పుడు అయోమయంలో పరిభ్రమిస్తున్న పరిపాలకులు రెండవ సమస్య:- నిజానికి రెండవ సమస్యయే మొదటి సమస్యను సృష్టించింది

కేంద్ర ప్రభుత్వమే యివాళ జాతి జనావళి ముందు పరీక్షకు నిలబడింది:- దేశం ఎదుర్కొనబోతున్న ఒక మహాప్రమాదానికి ప్రత్యక్ష తార్కాణం కాంతిశీకుల వరద:- కాంతిశీకుల వెడద దాని కదే ఒక పిడి సమస్యకాదు:- భీకర సమస్యలో ఒక భాగం;- అంతే:- మూలసమస్యను ఎలా పరిష్కరించదలుచుకున్నారో దేశానికి కేంద్ర పరిపాలకులు వివరించాలి:- లేనిపోని సమస్యను దేశానికి ఎందుకు సృష్టించారో సంజాయిషీ చెప్పాలి;- అయోమయంలో ఇలా ఎంతకాలం గిరికిలు కొడతారు? జాతి భవితవ్యాన్ని ఎటు నడిపిస్తున్నారు?

—ప్రశ్నలన్నింటికీ నూటి సమాధానాలను ప్రజా ప్రతినిధులు చెప్పాలి:- వారి పవిత్ర కర్తవ్యమది:- పరిపాలకులు తమ బాధ్యతలను సక్రమంగా, ధైర్యంగా దక్షతతో, దూరదృష్టితో నిర్వహిస్తున్నట్లు నిరూపించాలి;- దేశంకోసం ప్రజలు సర్వదా త్యాగం చేస్తారు:- ఉద్బోధా, సందేహాలూ, దేనికి?- దేశం అనేది ఏదో ఒక పార్టీవారి స్వంత ఆస్తికాదు:- జమీందారీ అంతకంటె కాదు;- దేశం ప్రజలది:- భౌగోళికంగా విస్తీర్ణాన్నీ, సరిహద్దులనూ, కాపాడి జనావళిని అభ్యుదయపథంలో నడిపించడానికి పరిపాలకులను ప్రజలు ఎన్నుకుంటారు;- పాలకవర్గాలవారు తమ బాధ్యతల నిర్వహణలో విఫలమైతే? ప్రజల కర్తవ్యమేమిటి? —ఊహించని అవాంతరాలు వస్తే ప్రజలు అర్థం చేసుకుంటారు;- పాలకవర్గాలకు అన్ని విధాలా అండగా నిలబడతారు.

ఐతే, అసాధారణ పరిస్థితులు ఏర్పడిన సమయంలో పాలకులకు ఏకాగ్రదృష్టీ, ఉన్నత ప్రవర్తనా, అవసరం;- తమ పార్టీ స్వప్రయోజనాలకంటె, ప్రాంతీయ కలహాలకంటె అసాధారణ పరిణామాలను పరిహరించడం మొదటి కర్తవ్యం;- ఆ మూల్య సమయాన్ని స్వల్ప విషయాలకోసం వృథా చేయరాదు.

అవతల భీకర ప్రమాదాలు పొంచి చూస్తున్నాయి;- ఇంచుమించు మొత్తం దేశాన్ని పరిపాలిస్తున్న అధికార కాంగ్రెస్‌వారు ఎటువంటి సమస్యలు తీసుకొని సతమతమవుతున్నారు?- కఠిన గూర గంవంటి జాబితాను పరికించాలి:- ఒకటి రెండు తక్కిన పార్టీల సంరంభాన్ని సైతం తిలకించడం చాలా అవసరం.

అధికార కాంగ్రెస్ పార్టీలో ప్రధాని శ్రీమతి గాంధీగారి మాటకు తిరుగులేదు;- మాన్యులైన అధినాయకులందరూ ఉన్నారు;- పార్టీ వ్యవహారాలను నడిపిస్తున్నారు;- ఐనా. స్వల్పమైన స్థానిక సమస్యలనుండి. ఆయా రాష్ట్రాలలో ప్రాంతీయ సమస్యలూ, ముఖ్యమంత్రుల రాజీనామాలూ, కొత్తవారి ఎంపికలూ—వరకూ అన్ని బాధ్యతలనూ శ్రీమతి గాంధీగారు స్వయంగా నిర్వహిస్తున్నారు:- ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటికి కొత్త అధ్యక్షుడుగా ఎవరుండాలి?- పి.సి.సి. సభ్యులు ఎన్నుకుంటే చాలుగదా?- అలా కుదరదు;- శ్రీమతి గాంధీ స్వయంగా నియమించాలి;- సర్వసభ్య సమావేశంలో సభ్యులు అలా తీర్మానించారు;- సమావేశానికి ఆమె హాజరయారు;- ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీగారిని ప్రధాని సంప్రదించి, ఒకపేరు ఖాయం చేస్తారు;- సభ్యుల అభిమతం ప్రధానంకాదు:- వాళ్లే అలా తీర్మానించారుగదా అంటే మార్గాంతరం లేదని అర్థం;- అధికార కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ నంజీవయ్యగారితో సమిత్తంలేదు. ప్రతి చిన్న విషయాన్నీ శ్రీమతిగాంధీ నిర్ణయానికి సమర్పించడం అనే ప్రక్రియ పరాకాష్ఠనందుతుంది.

మైసూరు రాష్ట్రంలోనూ అదే సమస్య అంకురించి, కొంచెం మెలికలు తిరిగింది;- అక్కడ అధికార కాంగ్రెస్ పార్టీలో మళ్లీ రెండు ముఠాలున్నాయి:- అదే తమాషా;- అవిభక్త కాంగ్రెస్‌లో అభివృద్ధి విరోధకులనందర్నీ వస్త్రకాలం చేసిన తరవాత, కొత్త కాంగ్రెస్‌లో ముఠా తగాయిదాలుండవని అభ్యుదయ మతాభిమానులు గట్టిగా విశ్వసించారు;- లాభంలేదు, కాంగ్రెస్ ఉన్నంత వరకూ అందులో ముఠాలుండి తీరాలి;- అమృతం సేవించి కూర్చున్న ముఠా తత్వాన్ని తన పార్టీలోకూడా శ్రీమతి గాంధీగారు అనుమతిస్తున్నారు;- మార్గాంతరంలేదు;- మైసూరు రాష్ట్ర పార్టీలో రెండు ముఠాలవారు శ్రీమతి గాంధీ అనుయాయులే;- ఐతే వరస్పరం శత్రువులు:- ప్రదేశ్ కమిటీ అధ్యక్ష పదవిని ఏ ముఠా వారికి ప్రసాదించాలో తేల్చుకోలేక, యింకా ఆలోచిస్తున్నారు ప్రధాని.

ఈలోగా అక్కడ పార్టీలో భీషణ కలహాలు:- ఢిల్లీకి ప్రయాణాలు:- నాయకులతో మంతనాలు.

ఇలాంటి సమస్యలూ, కలహాలూ, దేశ ప్రధాని అమూల్య సమయాన్ని వృథా చెయ్యాలా?- శ్రీయుతులు దేవరాజ ఉర్స్, సిద్ధబసవప్పల మధ్య నడుస్తున్న ముఠా తగాయిదాను జాతి భవితవ్యానికి సంబంధించిన సమస్యవలె అగ్రనాయకులు పరిగణించడం దేనికి?

నేటి సమయం ఎలాంటిది?- కేంద్ర ప్రభుత్వం ఎలా ప్రవర్తిస్తున్నది?

తమిళనాడు ప్రభుత్వం అహరహమూ ఏదో ఒక సమస్య తీసుకుని కేంద్రంతో కలహించడం, తమ రాష్ట్రానికి చెప్పలేనంత అన్యాయం జరుగుతున్నదని ఘోషించడం, ఏకైక కార్యక్రమంగా రూపొందించి ఉత్సాహంతో అనుసరిస్తున్నది;- అదే సమయంలో ఇరుగుపొరుగు రాష్ట్రాలతో ఏదో ఒక సాకు తీసుకుని అదే పనిగా కలహిస్తున్నది;— అడుగడుగునా మడతపేచీలు:- హిందీ భాష వ్యతిరేకతనుండి, కావేరీ నదీజలాల పంపకంనుండి, కేంద్ర-రాష్ట్ర సంబంధాలను తపకు అనుకూలంగా సవరించాలనే పట్టుదలవరకూ గంపెడన్ని కలహాలు. జాతీయతా భావాన్ని కృశింపచేసి, వేర్పాటు మనస్తత్వాన్ని ఒక పథకం ప్రకారం తమిళనాడు ప్రభుత్వం తమ రాష్ట్రంలో అన్ని రంగాలలోనూ అమలుజరిపి ప్రోత్సహిస్తున్నది.

రాజస్థాన్ అధికారకాంగ్రెస్ పార్టీలో తెరవెనుక బోలెడంత సందడిగా ఉంది.- ముఖ్యమంత్రి సుఖాడియాగారు పదవీత్యాగం చేస్తున్నారు? వారనుకెవరు?- శ్రీమతి గాంధీగారు ఎంపిక చెయ్యాలి:- చిన్నసమస్యకాదది:— చిక్కులెన్నో ఉన్నాయి:- ఆ రాష్ట్రంలో రాజకీయ సుస్థిరతకంటె అభ్యుదయ సాధనకంటె ముఖ్యమైనవి అధికారకాంగ్రెస్ ప్రాబల్యం రక్షణ, విస్తరణ;- జెనరల్ ఎన్నికల ముహూర్తం సమీపిస్తున్నది;- అధికారకాంగ్రెస్‌కు విజయం లభించాలి. అక్కడితో చాలదు:- శ్రీమతి గాంధీగారి సర్వాధికారాన్ని శిరసావహించేవారు మాత్రమే అధికారంలోకి రావాలి;- సుఖాడియాగారిని మరీ అంతదూరంగా ఉంచినా ప్రమాదం;- అధికారంలో కొనసాగనిచ్చినా యిబ్బంది- అంచేత నేర్పుగా వ్యవహరించాలి. శ్రీమతి గాంధీగారు అంచనాలు వేస్తున్నారు.

మనరాష్ట్రంలో తెలంగాణా సమస్యనుస్వయంగా పరిష్కరించడానికి ప్రధాని యత్నిస్తున్నారు;- అందులో విశేషంలేదు;- కేంద్ర స్థాయిలో నిర్ణయాలు తీసుకోవలసిన ముఖ్యసమస్య కనుక, అందులోనూ ఎన్నెన్నో మెలికలుతిరిగిన వ్యవహారంగనుక. ప్రధాని స్వయంగా పరిశీలించాలి:- ఐతే. ఇందులో విశేషం లేకపోలేదు:- సంవత్సరాలపాటు నిర్లక్ష్యంచేసిన తరువాత. తద్వారా ఎన్నో అవాంఛనీయ పరిణామాలుద్భవించిన పిమ్మట, ఇవాళ అకస్మాత్తుగా సమస్యకు మున్నెన్నడూలేనంత ప్రాముఖ్యమిచ్చి, తక్షణం పరిష్కరించాలని దేనికొసం తహతహలాడుతున్నారు?-

జెనరల్ ఎన్నికలు సమీపిస్తున్నాయి;- రాష్ట్రంలో అధికార కాంగ్రెస్‌పార్టీ చేతుల్లోనే రాష్ట్రం ఉండాలి;- రాష్ట్రాన్ని విభజిస్తారా?— తెలంగాణాను సంతృప్తిపరచడానికి ప్రత్యామ్నాయ మార్గాలున్నాయా?- చాలా పదంతులు వినవస్తున్నాయి.- నాయకుల ప్రసంగాల ధోరణి మారింది.

—మొత్తం సంరంభాన్ని గమనిస్తే, దేశం మనుగడ అవదలోపడిన సమయంలో కూడా. దేశంకంటె పార్టీ ముఖ్యమనే మనస్తత్వాన్ని విడనాడకండా, వ్యవహరిస్తున్న పరిపాలకులను చూస్తున్న ప్రజలు ప్రబోధాలువిని ఉత్సాహం తెచ్చుకోలేరు;- దేశ భవితవ్యం యిలాంటి పాలకుల చేతుల్లో ఏమవుతుందోనని ఆందోళన పడుతున్నారు. —అంచేత, పరీక్ష ఎవరికి?

చౌకధరల బియ్యపు డిపోల ఏర్పాటుకై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

రాజమండ్రి, జూలై 5 (పిటిఐ)

కూలా ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ నుండి ఇక్కడకు వచ్చిన రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ జానారెడ్డి ఆనందరెడ్డికి గోదావరి నైవేద్యలద్ద జిల్లా కలెక్టర్ శ్రీ మాల కొండయ్య, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరావు. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణమూర్తి ఇతరులనన సభ్యులు మనమైనస్వాగతం అందజేశారు

కందుకూరి వీరేశలింగంపంతులు నిర్మించిన టౌన్‌హాల్ నిర్వహణ సక్రమంగా జరగనందువల్ల దానిని ప్రభుత్వం దేవటాలని కోరుతూ యువజన సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె అప్పారావు ఒక విజ్ఞాపన పత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు.

ఆంధ్రభారతి పంచి తియేటర్‌కు రాజమండ్రిలో నిర్మించాలనికూడా వారి విజ్ఞాపనలో కోరారు.

ముఖ్యమార్గంలో ప్రజలతొక్కిడిలేకుండా చేయటానికై కూరగాయల మార్కెట్‌ను వేరే ప్రదేశానికి మార్చాలని కోరుతూ రాజమండ్రి చేంబర్ ఆఫ్ కామర్స్ సమర్పించిన విజ్ఞాపన పత్రంలో కోరింది.

రాజమండ్రిలో చవకధర బియ్యపు డిపోలు ప్రారంభంచేయాలని కోరుతూ స్థానిక కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులతో పాటు ముఖ్యమంత్రికి పెగా కార్మికులు ప్రదర్శన జరుపుతూవచ్చి ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

రాజమండ్రిలో 12 వందలమంది రిక్షా కార్మికులూ, రిక్షా యజమానులు లైసెన్సులు ఇవ్వాలని కార్మికులూ, పీడవారికి గృహనిర్మాణార్థం భూములను కేటాయించాలనీ వారా విజ్ఞాపన పత్రంలో కోరారు

జనసంఘ కార్యవర్గంలో తొలిమార్పుగా ముస్లిం సభ్యునికి స్థానం

ఉదయపూర్ జూలై 5 (పిటిఐ)

భారతీయ జనసంఘం కార్యవర్గంలో తొలిమార్పుగా షేక్ అబ్దుల్ రహమాన్ అనే ముస్లింకు సభ్యత్వం దొరికినది. షేక్ అబ్దుల్ రహమాన్ జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంవారు

జనసంఘం అధ్యక్షులు అటల్‌బిహారీ వాజ్‌పేయి ప్రకటించిన కార్యవర్గంలో 34 మంది సభ్యులున్నారు. పూర్వ కార్యవర్గం కన్నా ఈ కార్యవర్గంలో ముగ్గురుసభ్యులు అధికంగా ఉన్నారు

జనసంఘ కార్యవర్గంలో శ్రీ మతి సుమతిబాయి (మహారాష్ట్ర) శ్రీమతి కమల వర్మ (హర్యానా) ఉన్నారు పార్లమెంటు సభ్యులు ఎస్ ఎస్ భండారి ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతారు. పూర్వం కోశాధికారిగా ఉన్న నానాజీదేశ్‌ముఖ్ ఇప్పుడు పార్టీ అర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితులైనారు. ఇప్పుడు కోశాధికారిగా రామ్‌కాంత్ ఖాను నియమించారు పార్టీఉపాధ్యక్షులు డాక్టర్ ఖాయి మహాపీర్, పి వరమేశ్వరనీ ఎన్నికయినారు.

ఈ తడవ జనసంఘ కార్యవర్గంలో పార్లమెంటు సభ్యులు గ్వాలియర్ మహారాజా అయిన మాధవరావు సింధియాను తీసుకున్నారు పర్యావరణ మాజీ ఉప ముఖ్యమంత్రి వీరేంద్రకుమార్ సక్సెనాను కార్యవర్గ అహ్వానితుల పట్టికలో చేర్చారు: పార్టీ మాజీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు ఆర్గనైజింగ్ కార్యదర్శులను శాశ్వత ఆహ్వానితుల జాబితాలో చేర్చారు

పార్టీ కొత్త కార్యదర్శులు జగన్నాథరావు జోషి జగదీశ్ ప్రసాద్ మాథూర్ రామ్‌భేగాడ్ జోర్. గోపాలరావు ఠాకుర్ కార్యవర్గంలోకి కొత్తగా తీసుకున్నవారిలో విజయకుమార్ మల్హోత్రా (ఢిల్లీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్) కన్వర్‌లాల్ గుప్త హరిహర భారతి: నూరజీ జాన్ ఉన్నారు

వన్యమృగాల అంతర్రాష్ట్ర శృంగార క్రీడ

మదాసు జూలై 5 (యు ఎన్ ఐ.)

మైసూరు మదాసు రాష్ట్రాల అడవులలోని జింకలు ప్రణయకలాపం కోసం సరిహద్దులను దాటిపోతున్నాయని మదాసు అసెంబ్లీలో నేడు బాబాబ్ అనే ముస్లింలీగ్ సభ్యుడు వెల్లడించడంతో సభ్యులు కొంతసేపు చమత్కారంగా మాటాడి నవ్వుకున్నారు

సరిహద్దులోని ముదుమలై వన్యమృగ స్థావరంలో సౌకర్యాలగురించి వచ్చిన ప్రశ్నకు ఉపప్రశ్నలుగా జింకల ప్రణయానికిసంబంధించిన ప్రశ్న ఉత్పన్నమైనది ఏనుగుల శృంగార క్రీడకు స్థావరంలో ఏర్పాటు ఏమైనా కేటాయించారా అని శ్రీ వాహబ్ అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ ఓ పి రామన్ నవ్వి బాటపేశారు.

ఈ స్థావరంలోని జింకలు రహస్యంగా మైసూరు రాష్ట్రంలోని బందీపూర్ వన్యమృగ స్థావరానికి శృంగార క్రీడ నిమిత్తం వెడుతున్నాయని మరో సభ్యుడు నిట్టడిందార్ దానిపై సభ్యులంతా నవ్వుకున్నారు

ఉదర వ్యాధులుంటేనే 'కోకా కోలా' వల్ల హాని

పరిశోధనలో వెల్లడైనట్లు

కేంద్రమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 5 (పిటిఐ.)

హైదరాబాద్‌లోని పోషకాహార పరిశోధనశాల పరిశోధనల ఫలితంగా "కోకా కోలా" సాధారణ మానవుల ఆరోగ్యానికి భంగకరం కానీ, ఉదర వ్యాధులు కలవారికి మాత్రమే అవి హాని కలిగిస్తాయనీ నిర్ధారణ అయిందని నేడు లోక్‌సభలో శ్రీ ఎస్ ఎస్ లిస్ శ్రీ ఎమ్ సి డాగా అడిగిన ప్రశ్నలకు కేంద్ర ఆహారశాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ డి. పి చట్టోపాధ్యాయ వాత పూర్వకంగా సమాధానమిస్తూ తెలియ జేశారు

కోకాకోలా సీసాల లేబిల్స్‌పై "దీనిలో ఫాస్ఫారిక్ ఆసిడ్" ఉన్నది అని తెలియజేయాలని కోకాకోలా ఉత్పత్తి దారులను ఎత్తుత్వం కోరదలచిందా అని అడుగగా ఫాస్ఫారిక్ ఆసిడ్ వాడకానికి అనుమతి ఉన్నందున అలా కోరవలసిన అవసరం లేదని మంత్రి తెలియ జేశారు

ఆంధ్రప్రదేశ్‌లో ఇండియన్ బ్యాంకు కార్యకలాపాల విస్తరణ

విజయవాడ, జూలై 5 (పిటిఐ)

ఆంధ్రప్రదేశ్‌లో ఇండియన్ బ్యాంకు కార్యకలాపాల విస్తరణకు విస్తృతమైన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు అబ్యాంక్ కస్టోడియన్ జి. లక్ష్మీనారాయణన్ నిన్న ఇక్కడి తెలియజేశారు

లక్ష్మీనారాయణన్ ఆంధ్రప్రదేశ్ ఇండియన్ బ్యాంకు ఉద్యోగుల సంఘం 15వ వార్షిక సభకు నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ బ్యాంకు బ్రాంచీలను పటిష్టం కొత్తగా ఏర్పాటు చేయడమే కాక బ్యాంకు సేవలస్థాయిని పెంచనున్నట్లు ఆయన తెలిపారు

ఈ సభకు యూనియన్ అధ్యక్షులు జి. శ్రీరంగారావు అధ్యక్షత వహించారు

వరదనిరోధకపథకాలు పూర్తి అయిన దృష్ట్యా నష్టం తగ్గే సూచన

కేంద్ర నీటి పారుదల శాఖామంత్రి కె.ఎల్ రావు ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 5 (యు.ఎన్.ఐ)

ప్రతిసంవత్సరమూ వందలకూ ప్రజలకూ అమితంగా నష్టాన్ని కలిగిస్తున్న వరదల నివారణకై ప్రభుత్వం తగు చర్యలుతీసుకొనక పోవటంవల్ల నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

కేరళ, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో వరదల పరిస్థితిపై సావధాన తీర్మానంలో పార్లమెంటు సభ్యులు ఒక విజ్ఞప్తిని ప్రతిసంవత్సరమూ లక్షలాది ప్రజలకు అనేక విధాల అపకారాన్ని కలుగజేయటమేకాక వందలాది ధ్వంసంచేస్తున్న వరదల నిరోధానికై సమగ్రమైన పథకాన్ని తయారు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, కేరళకు చెందిన సభ్యులు తమ రాష్ట్రంలో నమ్మదగిన భూములు క్రమక్రమంగా నదుపు ముంపుకు గురియై పోతూఉండే ప్రమాదాన్ని అరికట్టటంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం తోడ్పడాలని కోరారు.

పై మూడు రాష్ట్రాలలోనూ వరదల నష్టాన్ని గురించిన వివరాలందజేస్తూ కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ కె.ఎల్. రావు వరదల ప్రమాదం వల్ల ప్రభుత్వం అత్యవసరతతోనే వ్యవహరిస్తున్నదనీ, ఇటీవల సంభవించిన నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వాలుఅంచనా వేసున్నాయనీ, వరదలవల్ల సాలినా వందకొట్ల మేరకు ఆస్తినష్టమూ కలుగుతున్నదనీ, అయితే వరదనిరోధక పథకాలు పూర్తి అయిన కారణంగా ఈ నష్టం చాలా తగ్గిపోయే అవకాశం ఉన్నదనీ తెలియజేశారు.

కేరళ రాష్ట్రంలో వరదలవల్ల నష్టాన్ని గూర్చి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరదబాధిత ప్రాంతాల ప్రజలకు సహాయం చేయటానికై 8కోట్ల రూపాయలు తాత్కాలిక ఋణంగా ఇవ్వమని కోరిందనీ. ఈ సందర్భంగా నీటి పారుదల, ఆర్థిక, వ్యవసాయ మంత్రిత్వశాఖల అధికారులు త్వరలో కేరళ పర్యటించి వరదల నష్టాన్ని అంచనా వేస్తారనీ ఈలోగా రాష్ట్ర ప్రభుత్వం తమ నిధులనుండి వరదబాధితులకు సహాయంచేసి ఆ మొత్తాన్ని తర్వాత కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తుందనీ శ్రీ కె ఎల్ రావు చెప్పారు.

శ్రీ రామ్‌లీ రేందర్ సింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఇంతవరకూ వరదనిరోధక కార్యక్రమాలకై 2 వందల కోట్ల రూపాయలు ఖర్చుచేశామనీ నాల్గవ ప్రణాళికలో మరొక 180 కోట్లు ఖర్చు చేస్తామనీ చెప్పారు.

కేరళలో సముద్రపు ముంపును గూర్చి శ్రీ ఎ కె గోపాలన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ రాబోయే 10 సంవత్సరాలలో ఈ విషయమై 40 కోటు ఖర్చు చేయగలిగితే ఈ సమస్య పరిష్కారం కాగలదని తాను భావిస్తున్నానని శ్రీ కె ఎల్. రావు చెప్పారు.

శ్రీ సి జనార్దన్ అడిగిన ప్రశ్నకు శ్రీ కె ఎల్. రావు సమాధానమిస్తూ కేరళలో వరదలవల్ల 24వేల హెక్టార్ల పరిపోలాలకు నష్టం కలిగిందనీ కొబ్బరి, అరటిరబ్బరు తోటలకు తీవ్రనష్టం కలిగినట్టు తెలిసిందని చెప్పారు 6 లక్షల మంది ప్రజలకు ఈ వరదలవల అపకారమూ నష్టమూ కలిగాయని కూడా ఆయన అన్నారు.

శ్రీ రామలగత్‌బాత్వాన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ బీహార్‌లో వరదలకు వరదలు రావటంవల్ల జననష్టంగానీ పశువుల నష్టంగానీ జరగలేదనీ ఆస్తి నష్టాన్ని గూర్చి రాష్ట్ర ప్రభుత్వంఅంచనా వేస్తున్నదనీ శ్రీ కె ఎల్. రావు తెలియజేశారు.

హరిజనుల కోసం ప్రతి జిల్లాలో ఏటా వేయి గృహాల నిర్మాణం

ఉపముఖ్యమంత్రి ప్రకటన

అనంతపురం, జూలై 5 (యు ఎన్ ఐ)

హరిజన కుటుంబాల కోసమై ప్రతి జిల్లాలో ఏటా వేయి గృహాలు నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు ఉపముఖ్యమంత్రి శ్రీ జి. వి నర్సింగరావు నేడిక్కడ పత్రికా టించారు

ఈ విషయంలో 12కోట్ల రూపాయల ఋణానికి రాష్ట్ర ప్రభుత్వం, జీవితబీమా కార్పొరేషనకు దరఖాస్తు పెట్టుకున్నదని ఆయన చెప్పారు

కూస్థితిలేని వారికి ఇంతవరకు ప్రభుత్వం తొమ్మిది లక్షల 80వేల హెక్టార్ల భూమిని పంచిపెట్టినదనీ, నాలుగులక్షల హెక్టార్ల అటవీ భూమిని ఇళ్ళనిర్మాణానికై పంచిపెట్టినదనీ ఉపముఖ్యమంత్రి వివరించారు.

పరీక్షలరద్దు సమంజసమే

అయ్యా,

వార్షిక పరీక్షల పేరిట నేడు జరుగుతున్న హడావిడి. డబ్బు రందుగ ఇంలో అంతా గాదు ఈ నిర్ణయము దానిని ఆపుతుంది. సంవత్సరమంతా చదువక పోయినా వార్షిక పరీక్షల. ప్యాసగుటకు తనుగొన్న అనైతిక విటకాల తతంగము అంతమైపోతుంది

ప్రతి సంవత్సరం జనవరి నెల నుండి వార్షిక పరీక్షల పాసు, వ్యవస్థా, పిల్లల ట్యూషన్లు మొదలగు గడపిడలలో నుమారు నాల్గునెలలు వ్యర్థమౌతుంది 75 శాతం హాజరుతోదక్కని వర్కుచెయించి ముందు తరగతికి పంపడం కాల మంచిది 75 తరగతికి కామన్ పరీక్ష అనవసరం.

పాఠశాలకు సంబంధించినపేరెంట్ బాడీ, స్టాఫ్‌తో కూడిన పరిశీలన దళం ఏర్పాటు గావించి ప్రతి నెల పిల్లల లేత చెయించిన పనిని పరిశీలించి లేనిపక్షంలో విద్యార్థులు పెరిగే అవకాశం కూడా పెరుగుతుంది

ఈసందర్భమున ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశంసిస్తున్నాను

టి. నరసింహం

నిజామాబాద్

* * *

II

"7. 10 తరగతులకు తప్ప మిగతా తరగతులకు వార్షిక పరీక్షలుండవనియు, ఇక విద్యార్థుల ఆందోళనలు, అల్లరులు, అరాజకములుండవనియు; ఇది విద్యావిధానానికి ప్రగతిమార్గమని ప్రభుత్వ నిర్ణయం చూచిన వారుఆశ్చర్యమును కలిగించినది నిజంగా యీ నిర్ణయమువల విద్యావమాణాలు ప్రమాదాలపాలు గాక తప్పదు విద్యాస్థాయి పెరుగుటకు బదులు తరుగుతుంది, వార్షిక పరీక్షలు లేవన్న ధీమాలో యిక విద్యార్థులు చదువుపై తగిన శ్రద్ధ చూపించకపోవుటయే గాక దురలవాటుకు, అక్రమ, అరాజకములకు; అవినీతికి; అశాంతికిపాల్పడే ప్రమాదం చాలయున్నది వార్షిక పరీక్షలున్నప్పుడే భయముతోనైన విద్యార్థులు పరీక్షకు సిద్ధపడుచు కృషి చేయుచు విద్యాభ్యాసములో "గురి ఉంచు" కలిగి యుండురే కాని యిప్పుడు వారు ఉన్నది పూర్తిగా కోల్పోవుటయే గాక కొంగొత్త పరిణామాలకు లోనుగాకతప్పదు వార్షిక పరీక్షలు లేవన్న ధైర్యములో ఉపాధ్యాయుల బృందాలు బోధన విషయములో తగిన శ్రద్ధ కనబర్చకపోవుటయే గాక వారికి మరింత విశ్రాంతిని కల్పించుకొనే అవకాశం లేకపోలేదు. విద్యాస్థాయి ఎడిపోవుటకిది మరింత దోహదము చేయగలదు.

దేశములోని యేరాష్ట్రము తీసికొనని నిర్ణయాన్ని మన రాష్ట్రము గైకొనడము నిజంగా ఏదారించాలి రాబోయే తీవ్ర సంకటములను దృష్టినందుంచుకొని మన ప్రభుత్వము వారు, విద్యాశాఖ వారు వార్షిక పరీక్షలవిషయములో పునర్విమర్శగావించి సరియగు నిర్ణయము ప్రకటిస్తే బాగుంటుంది.

టి. వర్మారావు

నిజాంపురాబాద్.

* * *

ఉప్పరిగూడ-కుర్మాగూడ రోడ్డు దుస్థితి

అయ్యా,

హైదరాబాద్‌లోని రావులపాలెం అలీబేగ్ పాంతంలో ఉప్పరిగూడా నుండి కుర్మాగూడాకు వెళ్లే రోడ్డు మరీ అధ్వాన్నంగా తయారైంది. ఈ రోడ్డు విషయమై ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు కూడా తెలియపర్చడమైంది కానీ ఇప్పటివరకు ఏమీ పట్టించుకొనకపోవడం శోచనీయము వర్షాకాలం ఈ రోడ్డు నుండి పోవాలంటె ఎంతోకష్టంగా ఉన్నది వర్షాకాలం ఈ రోడ్డుమీద నీరు పారుతూ అంతా రాళ్లతో నిండి ఉంటుంది బైకులు, రిక్షాలు పోవాలంటే నడిపించుకుని పోవలసిందె

మున్సిపల్ అధికారులుకానీ, లేకపోతే రాజకీయాల వారైనా ఈ విషయమై తగు చర్యలు తీసుకొని ప్రయాణికుల ఇబ్బందులను తొలిగించగలరని ఆశించుచున్నాను.

ఎస్. శ్రీనివాస్

ఉప్పరిగూడ.

* * *

భువనగిరిలో రక్షణాశాల ఆవశ్యకత

అయ్యా,

నల్గొండ జిల్లాలోగల భువనగిరి తాలూకా కేంద్రము ఈ తాలూకాలో జూనియర్ కాలేజీ ఉంది కాని ఉన్నత పాఠశాల లేదు. కనీసం ఒక్కటి ఉన్నత కాలేజీని కూడా నిర్మించుటలో ఆర్థిక చిక్కులు ఉన్నవే విద్యార్థులలో ఎక్కువ భాగం, ఎక్కువమంది) పేద విద్యార్థులే ఉన్నారు. పేద వంతులు దగరగల పట్టణాలకు వెళ్లి చదువుకుంటున్నారు. హైదరాబాదు నల్గొండ హన్మకొండ వరంగల్‌లలో ఉన్నత పాఠశాలలే లవు

ఈ తాలూకాకు సమీపంలో ఎన్నో గ్రామాలు ఉన్నాయి ఆ గ్రామాల నుండి చదువుకోడానికి ఎందరో విద్యార్థులు వస్తుంటారు ఇందులో అధిక

తెలంగాణాకు ద్రోహం తలపెడితే నాయకులకు వ్యతిరేకంగా ఉద్యమం

విద్యార్థినాయకుల హెచ్చరిక

హైదరాబాద్, జూలై 5

1956లో ఆంధ్ర-తెలంగాణల విలీనీకరణకు ప్రయత్నించిన డాక్టర్ చెన్నారెడ్డి ఇప్పుడు మళ్ళీ స్వప్రయోజనాలకోసం లాలూచీపడి ప్రధాని నాయకత్వంలోగల అధికారకాంగ్రెస్‌తో రహస్య ఒప్పందం కుదుర్చుకొని తెలంగాణ పోరాటాన్ని అంతమొందించి అమాయక ప్రజానీకాన్ని మోసగిస్తున్నాడని విద్యార్థి కార్యాచరణ సంఘం సంయుక్త మండలి అధ్యక్షుడు శ్రీ కె. సుధాకర్. ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. శోకికుమార్ నేడు ఒక ప్రకటనలో విమర్శించారు

తెలంగాణ డాక్టర్ చెన్నారెడ్డి స్వంత జాగీరుకాదని ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి అగ్రగామిత్వం వహించిన విద్యార్థులను సంప్రతించకుండా కొట్టిన్నర ప్రజలకు సంబంధించిన సమస్యపై తనకు తాను నిర్ణయం తీసుకొని ప్రత్యేక తెలంగాణ అభ్యర్థనను వదలివేయడానికి పిల్లేదని ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటు తప్ప మరేదీ ఆమోదయోగ్యం కాదని విద్యార్థి నాయకులు అన్నారు.

రాష్ట్రవిదాననసభకు 1972లో జరగనున్న ఎన్నికల సమయంలో డి.పి.ఎస్ నాయకత్వాన్ని ఓకంటకనిపెట్టి సముచిత రీతిని సమాధానం చెప్పాలనికూడా వారు తమ ప్రకటనలో తెలంగాణ ప్రజలను హెచ్చరించారు

ప్రజలకు ఆమోదయోగ్యంకాని ఏదో ఒక పరిష్కారాన్ని తెలంగాణ కుదుర్చుకునే పక్షంలో ద్రోహానికి తగినశాస్తి చెప్పడానికి వారికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించడంతప్ప గత్యంతరం లేదని కూడా వారు హెచ్చరించారు.

ప్రత్యేక రాష్ట్రవాంఛాసిద్ధికి ప్రారంభమైన మహోద్యమాన్ని విపరీతాకా సాగించడంలో సంపూర్ణంగా సహకరించాలని వారు తెలంగాణ యువతరానికి విద్యార్థి లోకానికి విజ్ఞప్తి చేశారు

దొంగవానికుంటకు మరమ్మతులు

కల్వకుర్తి పంచాయితీ సమితి నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)

అచ్చంపేట, జూలై 5

కల్వకుర్తి బాకులోని దొంగవానికుంటకు మరమ్మతులు చేయడానికి పంచాయితీ సమితి నాల్గవ స్థాయిసంఘం నిర్ణయించింది.

మంచినీటి బావుల మరమ్మతులకు, పాఠశాల భవనాల నిర్మాణం పూర్తి చేయడానికి, హరిజనవాడల పరిస్థితి మెరుగుపరచడానికి లక్షరూపాల నిధులు విడుదల చేసున్నట్టు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎల్. పాండురంగారెడ్డి ప్రకటించారు

రాజ్యాంగ రచనకు ప్రజా ప్రతినిధులే అర్హులు

నిపుణుల సంఘాన్ని నియమించినందుకు

డా॥ హ్యూఖాన్‌పై వివిధపార్టీల నాయకుల విమర్శ

న్యూఢిల్లీ, జూలై 5 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్‌కు రాజ్యాంగాన్ని రచించడానికి ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయడంపై ప్రసిడెంటు యాహ్యాఖాన్‌ను నేషనల్ అవామీపార్టీ (వలీ గ్రూప్) ప్రధాన కార్యదర్శి మహమూదుల్‌హక్ ఉస్మాని విమర్శించాడని కరాచీనుండి పెలువడిన పత్రికి జంగ్ ప్రకటించినది.

పాకిస్తాన్ అధ్యక్షులు ఎన్నికయిన ప్రజా ప్రతినిధులకు అధికారాన్ని అప్పగించి రాజ్యాంగాన్ని రచించే బాధ్యతను వారికి వదలివేయడం జాగుంటుందని ఉస్మాని అన్నారు పాకిస్తాన్ ఎదుర్కొనే రాజకీయ ఆర్థిక సమస్యలను ఎన్నికయిన ప్రతినిధులే పరిష్కరించగలరని ఆయన సూచించారు

ఎన్నికయిన ప్రజా ప్రతినిధులకు అధికారాన్ని అప్పగించే విషయమై ప్రసిడెంటు యాహ్యాఖాన్ ఎప్పటి తేదీని నిర్ణయించక పోవడంపై పీపుల్ పార్టీ ప్రముఖ నాయకుడు జుల్ఫికార్ అలీ భుట్టో తమ అసంతృప్తిని వ్యక్తం చేసారు ఏదో ఒక మిషతో సైనిక పాలనను పాకిస్తాన్ అధ్యక్షులు పొడిగింప చూస్తున్నారని ఆయన అన్నారు.

రాజ్యాంగాన్ని రచించడంలో మునిసిపల్ గురువుల సహకారాన్ని వినియోగించుకోవాలని ఉలేమాలవర్గం కోరినది

పాలనాధికారాన్ని ప్రజలకు అప్పగించడం రాజ్యాంగాన్ని రచించడం విషయంలో అనుసరించదలచిన పద్ధతులు ఎవరికి సంతోషాన్ని కలిగించలేదని కౌన్సిల్ ముస్లింలీగ్ అధ్యక్షులు మియా ముమతాజ్ దౌలతానా అన్నారు రాజ్యాంగాన్ని రచించడంలో తమ సహకారం ఉండగలదని పాకిస్తాన్ సంఘటితత్వానికి స్థిరత్వానికి భంగం కలగకుండా ఉండటానికై త్వరలో ప్రజాప్రతినిధులకు అధికారాన్ని అప్పగించాలని దౌలతానా అన్నారు

జమయతేఇస్లాం చీఫ్ మౌలానా అబుల్‌అలామౌదూది నిపుణులు తయారుచేసే ముసాయిదా రాజ్యాంగాన్ని యథేచ్ఛగా సవరించడానికి నేషనల్ అసెంబ్లికి పూర్తి అధికారాలు ఉండాలని కోరారు

మౌలానాగులామ్‌గౌస్ హజర్వి ఉలేమాలు సూచించిన 12 అంశాలనురాజ్యాంగంలో చేర్చాలని కోరారు,

కేంద్ర ఉక్కుమంత్రి సోలెండ్ రుమేనియాలకు నేడు ప్రయాణం

న్యూఢిల్లీ, జూలై 5 (యు ఎన్.ఐ.)

బంగ్లాదేశ్ సమస్య భారతదేశం అనుసరిస్తున్న వైఖరిని వివరించడానికి ఎనిమిది రోజుల పర్యటనపై పోలెండ్ రుమేనియాలకు మంగళవారంనాడు బయలుదేరనున్న కేంద్రప్రభుత్వ ఉక్కుగనుల శాఖమంత్రి హెచ్ హనుమంతయ్య మాస్కోలో ఈ నెల 6వ తేదీన అగి బొకారో ఉక్కు కర్మాగారాన్ని గురించి సోవియెట్ ప్రభుత్వంతో సంప్రతించుతారు

శ్రీ కుమారమంగళం బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధించి మాస్కోకాక సెంట్రల్ డిజైన్స్ ఇంజనీరింగ్ బ్యూరో విషయమై చర్చించుతారు.

7వ తేదీన ఆయన మాస్కోనుండి బార్సాకు వెళ్తారు. అక్కడ రెండు రోజులండి బుకారెస్టుకు వెళ్ళగలరు. కుమార మంగళం ఢిల్లీకి జూలై 14న తిరిగివస్తారు.

ఒకేకాన్పులో తొమ్మిది మందిని ప్రసవించిన మహిళ సంతానాపేక్ష

హౌస్టోలులూ, జూలై 5 (ఏ పి)

గత నెలలో ఒకేకాన్పులో తొమ్మిది మంది పిల్లలను ప్రసవించిన శ్రీమతి జెథాల్డిస్ బోదరిక్ తాను ఇంకాపిల్లలను కనదలచుకున్నానని అవసరమయితే దీనికోసం మందులుకూడా తీసుకుంటానని చెప్పారు.

గత నెల 18వ తేదీనఆమెకు ఒకేకాన్పులో తొమ్మిది శిశువులు జన్మించారు. వారిలో ఇద్దరు జన్మించినప్పుడే మరణించి ఉన్నారు మిగతా ఏడు గురుకూడా తరువాత ఒక్కొక్కరుగా మొత్తంమంది శిశువులూ మరణించారు

రెండునెలల గర్భస్థితోఉన్నప్పుడు పరీక్షించిన డాక్టర్లు కవలలు పుడతారని చెప్పారనీ మూడో నెలలో పరీక్షించినప్పుడు కనీసం ముగురయినా పుడతారని చెప్పారనీ ఆ తరువాత వదిహేను రోజులయినాగడిచింది అదో మళ్ళీ పరీక్షచేసి గర్భంలో ఆరు పిండాలు ఉన్నట్టు చెప్పారనీ ఆమె వివరించారు.

మళ్ళీ ఆ తరువాత ఆరు వారాలు గడచిన పిమ్మట పరీక్షించి కనీసం ఏడెనిమిది మంది పిల్లలు ఉంటారని డాక్టర్లు చెప్పారు.

శ్రీమతి బోదరిక్ తన భర్తతో కలసి నిద్రనుండి ఇక్కడికి విశ్రాంతి తీసుకోవడానికి వచ్చారు శ్రీమతి బోదరిక్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

ప్రసూతివిషయంలో తానుముందే ఏ. ఇయపడలేదని డాక్టర్లపై తనకు గట్టి నమ్మకం ఉన్నందువల్ల తనకేమీభయం కలుగలేదనీ ఆమె ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

మహబూబ్‌నగర్‌లో చాకలి వాండ్లపై వృత్తి పన్నురద్దు

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, జూలై 5

చాకలి వాండ్లమీద, వర్కశాపులమీద వృత్తిపన్నును మినహాయించాలని మహబూబ్ నగర్ మునిసిపాలిటీ తీర్మానించినది

క్షౌరశాలలకు, లాండ్రీలకు, కుమ్మరి పనివారికి లైసెన్సు ఫీజును మినహాయించాలని కూడా మునిసిపాలిటీ తీర్మానించింది

మునిసిపల్ చైర్మన్ శ్రీ జి రామలింగం అధ్యక్షతన ఇటీవల జరిగిన సమావేశంలో మురుగుకాల్వల నిర్మాణానికి, పారుదల పథకాన్ని పరిచయడానికి ₹710 రూపాయల మొత్తాన్ని కూడా మంజూరు చేశారు

మునిసిపాలిటీవారు ఇటీవలే నిర్మించిన ట్రావలర్స్ బంగళా విషయమై సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. భవనమంతా పగుళ్ళుబారిన ఈబంగళాను కూలగొట్టి కొత్త దాన్ని నిర్మించాలని కొందరు సభ్యులు సూచించారు కొంతమంది దీనికి బిల్లు చెల్లించడంపై అనేక మంది అభ్యంతరం తెలిపారు

పాలెం మృతుల కుటుంబాలకు రామన్నపేట సమితి విరాళం

రామన్నపేట, జూలై 5

మహబూబ్‌నగర్‌జిల్లా, పాలెంలో జరిగిన ఘోర ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాల సహాయార్థమై 240రూపాయల విరాళం అందజేయడానికి రామన్నపేట సమితి సర్వసభ్య సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

ఉన్నత విద్యకు నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం

ప్రమాణాలు పడిపోవడానికి గల కారణాలపై గజేంద్రగడ్కర్ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, జూలై 5 (పిటిఐ)

దేశంలో ఉన్నత విద్యాభ్యాసానికి ద్రవ్యలోపం చాలా తీవ్రమైన సమస్యగా తలెత్తింది. కేంద్ర ప్రభుత్వంగాని రాష్ట్ర ప్రభుత్వాలుగాని నిధులు కేటాయించేటప్పుడు ఉన్నత విద్యాభ్యాసానికి అవసరప్రాధాన్యం ఇవ్వడంలేదు.

డాక్టర్ వి.కె. గజేంద్ర గడ్కర్ అధ్యక్షతన యు.జి.సి. ఏర్పాటుచేసిన కమిటీ తమ నివేదికలో పై అభిప్రాయాన్ని వెలిబుచ్చింది

యూనివర్సిటీల వ్యవస్థ, యూనివర్సిటీలు, అనుబంధ కళాశాలల మధ్య సంబంధాలు యూనివర్సిటీ సంస్థలలో విద్యార్థులకు స్థానం కల్పించటం. ఇంకా తదితర అంశాలను గురించి పరిశీలించవలసిందిగా యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం ఈ కమిటీని కోరింది

విద్యార్థులలో అత్యధికులు తమ సాంఘికస్థితి త్వరితగతికి పెంచుకోవాలన్న తపనతో చెందుతుండగా మెరిట్ ఆధారంగా మాత్రమే ప్రవేశమివ్వాలని కొందరు యూనివర్సిటీలు ప్రయత్నిస్తుండడంవల్ల వెనుకబడిన వర్గాలవారికి ప్రయోజనకరం కాలేకపోతున్నదని విద్యావ్యాప్తిని అరికట్టే ప్రయత్నాలు పరిహరించాలని గజేంద్రగడ్కర్ కమిటి పేర్కొన్నది.

లేబొరేటరీ, లైబ్రరీ పుస్తకాలు లేనప్పుడు విద్యాప్రమాణాలు పడిపోతున్నందుకు విద్యార్థులను నిందించిఫలితంలేదని విద్యార్థికి అధ్యాపకునికిన్నిపాత సంబంధాలు ఉండడానికి ఆస్కారం లేకుండా నివృత్తిలాలా పెరిగిపోయిందని స్కాలర్ షిప్పులుకాని హాస్టల్ సౌకర్యాలుకానికూడా లేవని కమిటి పేర్కొన్నది

నివేదికలో ఇంకా దిగువ అంశాలు ఉన్నాయి.

ఆధునిక అవసరాలకు అనుగుణంగా యూనివర్సిటీలను పునర్వ్యవస్థీకరించాలంటే అదిక నిధులు కావాలి

విద్యార్థులలో అశాంతికి మూలకారణం విద్యావంతుల నిరుద్యోగం.

ప్రస్తుత విద్యావిధానానికి ఒక నిర్దిష్ట లక్ష్యం, ప్రయోజనమేదీ లేదు.

యూనివర్సిటీలు ఆకాశ మార్గాలుగా ఉండరాదు విద్యనిత్యజీవితానికి సంబంధించినదై ఉండాలి.

పాఠ్యప్రణాళిక, పరీక్షా పద్ధతులు, బోధనావిధానం పూర్తిగా మారాలి.

నమూనంపట్ల ఆసక్తి, విద్యాప్రకాలు లేకపోవడంవల్ల వివిధ ముఖ్యమైన సమస్యలు విద్యార్థులను ప్రాంతీయ, భాషా, కులతత్వ సమస్యలపై సులభంగా రెచ్చగొట్టడానికి అవకాశంఉంది.

వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ అధ్యక్షుని ప్రకటనపై విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ (ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ కు "డెప్యూటేషన్"పై వచ్చిన ఉద్యోగులందరిని వారు ఏయేశాఖల నుండివచ్చారో ఆ శాఖలకు పంపించివేస్తే సంతోషిస్తామని ఎగ్రికల్చరల్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ దీనదయాల్ ఏస్. మహేంద్ర నేడు ప్రకటించారు.

కార్పొరేషన్ అధ్యక్షుడు ఇటీవల ఒక ప్రకటనలో ఆదనపు సిబ్బందిని పెనయం తాలపైన నిందవేయడానికి ప్రయత్నించడం కార్పొరేషన్ చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నించడమేనని శ్రీ మహేంద్ర అన్నారు.

బలంఆరోగ్యంపొందండి

ఆధునిక శాస్త్రీయ విద్యుత్చికిత్సల సహాయముతో ఉచిత చికిత్స చేయబడును ప్రఖ్యాతి గాంచిన గుప్త రోగముల స్పెషలిస్టు డాక్టర్ రాజా బలహీనతకు శక్తి హీనతకు శాస్త్రీయమైన చికిత్స చేయబడును పెళ్ళికి ముందు లేక తరువాత ఒకసారి సంప్రదించండి

ముఖ్యమైన బ్యాధి నివారణ చేయుటకు 12 గంటల వ్యవధి అవసరము.

వేళలు: ఉదయము 8 నుండి రాత్రి 9-30వ

రాజా డిస్పెన్సరీ

కాచిగూడ, స్టేషన్‌రోడ్

పబ్లిక్‌టాయిలెట్ పక్క, హైదరాబాద్-27

(Khan & Sons)

బంగ్లాదేశ్‌పై మన వైఖరి పట్ల పలుదేశాల సానుభూతి

లోక్‌సభలో మంత్రి స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 5 [యు.ఎన్.ఐ]

బంగ్లాదేశ్ పట్ల ప్రపంచ రాజ్యాల వైఖరి ఆశించినంత సముచితంగాలేవని విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు

అయితే, అంతమాత్రంచేత బంగ్లాదేశ్ పట్ల మనం తీసుకున్న వైఖరిని బలపరచడం లేదని భావించడం పొరపాటని కూడా ఆయన అన్నారు,

ప్రపంచరాజ్యాలుమనపట్లసానుభూతితో ఉన్నాయనేదే విదేశీ పర్యటన జరిపిన పార్లమెంటరీ ప్రతినిధివర్గాల అభిప్రాయం అధికార అనధికార ప్రముఖులు కూడా అదే అభిప్రాయం ప్రకటించారు అయితే మన ప్రయత్నాలు మనంకొనసాగించాలని రాయన చెప్పారు.

బంగ్లాదేశ్ సమస్య పరిష్కారానికి శీఘ్ర ఆగమనమును ఏర్పాటు చేసే ప్రతిపాదన కూడా లేదని ఆయన చెప్పారు.

అంటరానితనం నిర్మూలనకై విజ్ఞప్తి

మహబూబాబాద్, జూలై 5

కరీంనగర్ జిల్లా బీమదేవరపల్లి సమితికి చెందిన కొత్తపల్లి గ్రామంలో గత బుధవారంనాడు హరిజన దినోత్సవం జరిపారు.

గ్రామస్థులు పెద్ద ఊరేగింపుగా గ్రామ వీధులలో "అంటరానితనం నిర్మూలించాలని" నినాదములుచేస్తూ హరిజనవాడకు వెళ్ళారు.

హరిజనులు శ్రమదానముతో హరిజన వాడనుండి గ్రామానికి రోడ్డు చేశారు.

హరిజనులకు దప్పు వాయిద్యం గృహాలంకరణ ఆరోగ్యవంతమైన శిశువుల పోటీలతో ఇతర అటల పోటీలుకూడ నిర్వహించారు.

హరిజనవాడలో ఏర్పాటుచేసిన సభకు శ్రీ చంద్రశేఖరరావు అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ వి. రాజేశ్వరరావు మాటాడుతూ హరిజనులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యములను వివరించి వాటిని సద్వినియోగ పరచుకోవాలని కోరారు.

అంటరాని తనమునుపూర్తిగా నిర్మూలించుటకై అందరూ శ్రద్ధతీసుకోవలసిన ఆయన ఉద్బోధించారు.

సర్పంచ్ శ్రీ రామమోహన్, ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్. నారాయణ, శ్రీ దూమయ్య ప్రభృతులు పరిశుభ్రత, హరిజనులకు విద్య అంటరానితనము నిర్మూలన గూర్చి ఉపన్యసించారు.

శ్రీ వి. రాజేశ్వరరావు, ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు ప్రదానము చేశారు. కొలగా పాఠశాలలో చేరిన హరిజన బాలకు పలకలు ఉచితముగా పంచిపెట్టారు.

యు.పి.లో చక్కెరమిల్లుల జాతీయీకరణకు పి.సి.సి. అభ్యర్థన

లక్నో, జూలై 5 (యు ఎన్.ఐ)

ఉత్తరప్రదేశ్‌లో పంచదార పరిశ్రమను జాతీయంచేయడానికి తక్షణ చర్యలను తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రప్రభుత్వాన్ని ఉత్తరప్రదేశ్ అధికారకాంగ్రెస్ కమిటి నిన్న అభ్యర్థించినది

రెండు రోజులపాటు జరిగిన ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సర్వసభ్య సమావేశంలో ఈ సందర్భంగా ఒకతీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

మాజీకేంద్రమంత్రి అజిత్ ప్రసాద్ జైన్ చక్కెరపరిశ్రమను జాతీయంచేయాలనే తీర్మానాన్ని ప్రతిపాదించగా పార్టమెంటుసభ్యుడు నరసింగనారాయణపాండే దానిని బలపరచారు. ఈ పరిశ్రమను ఏనాడో జాతీయంచేయవలసి ఉండెనని శ్రీ పాండే అన్నారు,

చక్కెరమిల్లులో తయారైన మరమ్మతులేనివానిని అభివృద్ధి పరచడానికి మిల్లు యజమానులు ఆసక్తిచూపడంలేదని అందువల్ల ఈ పరిశ్రమను త్వరగా జాతీయంచేయకపోతే ఇది ధ్వంసంకాగలదని తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ అజిత్ ప్రసాద్ జైన్ అన్నారు

ఈమధ్య రాష్ట్రప్రభుత్వం పన్నెండు మిల్లులయాజమాన్యాన్ని స్వాధీనంచేసుకొనడానికి ఈ పరిశ్రమను జాతీయం చేయటంతో సంబంధంలేదని ఆదిపాక్షికమైన చర్యమాత్రమేనని ఆయన అభిప్రాయపడినారు. మిల్లులకుచెలించవలసిన సహకారాన్ని సెక్యూరిటీబాండ్లలో ఇవ్వవచ్చని జైన్ సూచించారు

పంచదారమిల్లులు ప్రభుత్వానికిచెలించవలసినబకాయాలు, చెరకుకొనుగోలుసందర్భంగా రైతులకుచెలించవలసిన ధనాన్ని వెంటనే చెల్లించేలా తక్షణచర్యలను తీసుకోవాలని శ్రీ పాండేకోరారు.

చర్చకు ముఖ్యమంత్రి కమలాపతి త్రిపాఠి సమాధానాన్నిఇస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమురెండుకూడా పంచదార మిల్లుజాతీయకరణకు వ్యతిరేకం అని అన్నారు. వాగ్దానం చేయడం వాగ్దానంనుండి వెనక్కు పోయదిలేదని స్పష్టంచేశారు

దిట్టమైన కట్టడాలు: ప్రఖ్యాత నిర్మాణములు-1



24 ఏండ్ల పైబడి పేరు పొందినది—ఇంకను విస్తరిల్లుచున్నది.

ఉచిత పాంపేరిక నలపాలకు ఈ క్రిందివారికి వ్రాయండి: సిమెంట్ సర్వీస్ బ్యూరో, 'డి గ్రోవ్', మద్రాసు-18

అలకలలో, వేడికోళ్లలో, లాలింపులలో, కవ్వింపులలో మనోహరంగా ద్యోతకమయ్యే మగువల మనోవికారాలే మెఫ్రిన్‌కు ప్రేరేపకాలు!

మెఫ్రిన్

మెఫ్రిన్ చీరలు మానినులను స్వప్న సుందరులా అలంకరిస్తాయి. కారణం, అవి చిరుగాలి తరగల వలె తేలికగా ఉంటాయి.

మెఫ్రిన్ 100% పాలియెస్టరు చీరలు మరియు పాలియెస్టరు కలిపిన కాటన్ చీరలు; పాలియెస్టరు కలిపిన డ్రెస్ మెటీరియల్సు — తేలికయైన లాన్సు, వేసవి కాంబ్రిక్సు మరియు సొగసైన మనోహరమైన పాప్లిన్సు.

ఇంకా: అధునాతనమైన అద్భుతమైన రంగులలో మరియు ప్రింట్లలో పాలియెస్టరు కలిపిన 'షెర్రాసిల్' కాటన్ షర్టింగులు; హుందాయైన రంగులలో, చారలలో, గళ్లలో, పాలియెస్టరు కలిపిన 'ఎస్టర్‌కాట్' కాటన్ సూటింగులు.

మహత్‌లాల్ గ్రూప్

MAHATLAL GROUP

ఆంధ్రప్రదేశ్‌లో ఆమోదించిన రిటెల్ షాపులు

ఫెయిర్ డ్రైజ్ కాట్ సోర్ అబిడ్‌రోడ్ గాంధీ విగ్రహం ఎదుట. హైదరాబాద్
తాండెపు బదర్స్ ట్రంక్ రోడ్ నెల్లూరు.
బాబు టెక్స్‌టైల్స్ మెయిన్‌రోడ్, మచిలీపట్నం
పెయిర్ పెర్ఫెక్ట్ కాట్ సోర్స్ ఎం.జి రోడ్. సికిందరాబాద్
శ్రీ పద్మ టెక్స్‌టైల్స్ మెయిన్ రోడ్. రాజమండ్రి
శాంక్లర్ బజారు వీధి తిరుపతి.
తిరువన్ హనుమంతు కార్నర్, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్
హిరావత్ టెక్స్‌టైల్స్ మెయిన్ రోడ్. విశాఖపట్నం
తాండెపు బదర్స్ బీ సెంట్‌రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ
వెంకటేష్ వస్త్రాలయ సుభాష్ రోడ్, కాకినాడ.

మొక్కల తెగుళ్లను నివారించుకోండి

ఫైరైడ్‌తో

తయారుచేయువారు:
ది ఆల్కలీ & కెమికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
ఎసిసిఐ హౌస్ ఆఫీసులు
18 స్ట్రాండ్ రోడ్, కలకత్తా-1
క్రిసెంట్ హౌస్, ఎనెక్స్ రోడ్, బొంబాయి-1
378 సేలాత్ మంజిల్ మౌంట్ రోడ్ రోడ్, మద్రాసు-1
హోమిబాబ్ హౌస్, కన్నాట్‌ప్లేస్, న్యూఢిల్లీ-1

'ఫైరైడ్' వ్యాపార నామం. ఇది ఎసిసిఐ ఫైరైడ్‌తో నియోగించినది.

★ అమోఘమైన పూతినాశని
★ వెంటనే పనిచేస్తుంది

వీటికి ఉపయోగించవచ్చు
ద్రాక్ష, బంగాళదుంప, మిరప, వరి, జీలకర్ర, పేరుశనగ, పొగాకు వగైరా...

ఫైరైడ్

రక్తదానం చేసే ఖైదీలకు శిక్షతగ్గింపు

తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి ప్రకటన

మద్రాసు, జూలై 5 (యు ఎన్ ఐ)

రక్తాన్ని దానంచేసే ఖైదీలకు శిక్ష తగ్గిస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధి నేడు రాష్ట్ర విధాన సభలో ప్రకటించారు.

సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ మూడునెలకోకసారి రక్తదానం చేసినవారికి తదుపరు 15 రోజులపాటు శిక్ష తగ్గుతుందని ఆయన వివరించారు

పోలీసులు రక్తదానం చేసే వేరే పథకాన్ని కూడా ప్రవేశపెడుతున్నామని శ్రీ కరుణానిధి అన్నారు.

కాశీపతి అవధానులకు సంగారెడ్డిలో సన్మానం

సంగారెడ్డి జూలై 5

స్థానిక మాణిక్యప్రభు మందిరంలో వట్టణ సాహిత్య సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం వజ్రాన గుంటూరు జిల్లా మాచర గ్రామానికి చెందిన శ్రీ పోతూరి కాశీపత్య వధానులు వారికి ఇటీవల సన్మానంచేసారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి శ్రీ రాజశేఖర శాస్త్రి అధ్యక్షత వహించారు.

తాము రచించిన గ్రంథములలోని చిత్రకవితా రచనలతోను, ఆశుకవిత్వముతోను, చిత్రకవితా పఠనంగముతోను శ్రీకాశీపత్యవధానులు సభికులను ఆనందింపచేసారు.

శ్రీయుతులు రాజశేఖరశాస్త్రి, న్యాయవాది కృష్ణ మాచార్యులు. ఎమ్. రంగకృష్ణమాచార్యులు, ఎమ్. దేవీప్రసాద్ ప్రభృతులు తమ ప్రసంగాలలో శ్రీ అవధానం వ్రతకను ప్రశంసించారు

సాహిత్యసంఘం వజ్రాన శ్రీ అవధానుల వారికి శ్రీ ఎమ్ లక్ష్మీనారాయణాచార్యులు, ఇ కృష్ణమాచార్యులు నూట పదహారు రూపాయలు, నూతన వస్త్రాలు ఇచ్చినత్కరించారు.

జపాన్ మంత్రివర్గాన్ని పునర్నిర్మిస్తా ప్రధాని ఇసాకూ ప్రకటన

చాలామంది ప్రముఖులకు ఉద్వాసన

టోక్యో, జూలై 5 (యు.పి.ఐ)

జపాన్ ప్రధాని ఇసాకుసాటో నేడు తన మంత్రివర్గాన్ని పునర్నిర్మించారు. చాలా మంది పాతవారిని తీసివేసారు

తన అనంతరం ప్రధాని పదవికి తగిన వ్యక్తి అని అతను భావించే కియోషీ ఫుకుడాను కాబినెట్‌లోకి ఆయన అర్థిక మంత్రిగా నియమించారు.

ప్రధాని పదవిని కోరుతున్న మరో నాయకుడు టెక్యూయి తనకాను అంతర్జాతీయ వాణిజ్యం పరిశ్రమల మంత్రిగా నియమించారు

ఆత్మరక్షణదళాల మాజీడైరెక్టర్ జనరల్ యసుహిరో నాకసోనిని అర్థికార పార్టీయైన లిబరల్ డెమోక్రటిక్ పార్టీ కార్యదర్శిగా నియమించారు సైనిక వ్యవహారాల నర్వాధికారి హోదాలో ఇతను అమెరికా రక్షణమంత్రి మెల్విలాయర్డ్‌ను జపాన్‌కు ఆహ్వానించారు. నాకసోనీ లాయర్ చర్చలపూర్తి అయ్యేదాకా ప్రధాని సాటో తన మంత్రివర్గ ఏర్పాటు నిర్ణయాన్ని ప్రకటించారు

13వ యువజన సమాఖ్య ఆధ్వర్యాన అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

హైదరాబాద్ జూలై 5

బంగ్లాదేశ్‌లో మారణహత్యాకాండ సాగిస్తున్న పాకిస్తాన్‌కు సైనిక సహాయం కొనసాగిస్తున్న అమెరికా సామ్రాజ్య విధానాన్ని ఖండిస్తూ ఈనెల 13న 'నిరసన దినం' జరపాలని అఖిలభారత యువజన సమాఖ్య, విద్యార్థిసమాఖ్య ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని అరోజుర్యాలీలు, ప్రదర్శనలు జరిపి బంగ్లాదేశ్ ఉద్యమానికి తమ సంఘీభావాన్ని పరోక్షసారి ప్రకటించాలని రాష్ట్రీయ యువజన సమాఖ్య తన శాఖలకు ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేసినది.

ఆరోజు అమెరికా వ్యతిరేకనినాదాలతో సహా భారతదేశం బంగ్లాదేశ్‌ను గుర్తించాలంటూ నినాదాలు చేయాలని ప్రకటనలో కోరారు

నేపాల్‌లో వరదలవల్ల 180 మంది మృతి

కాట్మండు, జూలై 5 (పి టి ఐ)

ఇటీవల నేపాల్‌లో వరదలవల మొత్తం 180మంది మరణించినట్లు తెలియవచ్చింది. ఇక్కడికి 100 కిలోమీటర్ల దూరంలో భీమ్కీ-భదేశ్ గ్రామవంచాయతీ ప్రాంతంలో 22 మంది మరణించారు

ఈ వేడిలాలో తొమ్మిది వందల పశువులు మరణించినట్లు తెలస్తోంది

27 వందల హెక్టర్ల భూమిలో పంట పొలాలకు నష్టం కలిగింది

శ్రీలంక భారతీయుల గురించిన ఒప్పందాన్ని సవరించే ప్రసక్తిలేదు

లోకసభలో స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 5 (యు. ఎన్ ఐ)

శ్రీలంకలో ఉంటున్న, ఏ దేశపౌరసత్వమూలేని భారతీయులను గురించి సింహళ భారత ప్రభుత్వాలమధ్య ఇటీవలకుదిరిన ఒప్పందాన్ని సవరించే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం పరిశీలనలో లేదని విదేశవ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎం హమ్మదీ ఇరీఫ్‌కు చెప్పారు.

నిరక్షరాస్యులగ్రామంలో హరిజన ఉత్సవం

మహబూబ్‌నగర్, జూలై 5

జడ్చర్ల తాలూకా సదుపోలు గ్రామంలోని హరిజనవాడలో ఇటీవల ఏర్పాటుచేసిన హరిజన ఉత్సవానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఎమ్ ఆనందుల్లానాయిడ్ జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కె కె రెడ్డి ప్రభుతుల విచ్చేసారు కలెక్టర్ గ్రామస్థులకు గ్రామస్థులు ఘనస్వాగత మిచ్చారు

ప్రజల ఉపయోగానికై ప్రభుత్వం అనేక పథకాలను అమలు పరుస్తున్నదనీ ముఖ్యంగా హరిజనులు ముందుకువచ్చి ప్రభుత్వ కార్యక్రమాలలో పాలొనాలనీ, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె కె రెడ్డి అన్నారు

సర్పంచ్ శ్రీ శ్యామ్‌రావు వందనసమర్పణ చేసారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించి స్వాతంత్ర్య యోధులకు పూర్తిమద్దతు ఇవ్వాలి

యు పి మార్క్సిస్టు పార్టీ విజ్ఞప్తి

లక్నో, జూలై 5 (యు. ఎన్ ఐ)

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించి ఆయుధ సరఫరాతో సహా అన్ని విధాల సహాయాన్నీ బంగ్లాదేశ్ స్వాతంత్ర్య యోధులకు అందజేయాలని కమ్యూనిస్టు మార్క్సిస్టుపార్టీ రాష్ట్రీయ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది.

బంగ్లాదేశ్ నుంచి వచ్చిన శరణార్థుల సంఖ్య విపరీతంగా పెరిగి పెరిగి పోతుండటం పట్ల నిన్న సాయంత్రం జరిగిన పార్టీ సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు

ఉత్తరప్రదేశ్‌లో ముంపుపడేందుకు సిద్ధంగా ఉన్న 12మిల్లులను ప్రభుత్వం వేలపటం సరియైనదిగాదని యంత్రాలకై ఆ మిల్లుల యజమానులకు ఏప్రిమీటులు వెల్లిండటమేనని బ్యాబ్యానిస్తూ చక్కెర పరిశ్రమలను వెంటనే జాతీయం చేయటం అవసరమని వారా సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు

రాయబారి కీటింగ్ ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ జూలై 5 (యు ఎన్.ఐ)

వాషింగ్టన్‌లో అమెరికా ప్రభుత్వంతో సంప్రతించి భారతదేశంలోని అమెరికా రాయబారి కెన్నెత్ కీటింగ్ నేడు ఇక్కడికి వచ్చారు వాలుగువారాలపాటుఆయన అమెరికాలో ఉన్నారు.

భారత ప్రభుత్వంతో సంప్రతించే నిమిత్తం అమెరికా ఆర్థికమంత్రి రిచర్డు నిక్సెన్ డాక్టర్ హెన్రికిసింగర్ రేపు ఇక్కడికి వస్తున్నారు.

కార్యవర్గ ఆదేశాలను కాదంటే పార్టీనుండి వెళ్లిపోక తప్పదు

బీహార్ విధానసభ్యుల్లోపి.ఎస్.పికొనసాగరాదని స్పష్టంచేస్తూ గోరే ప్రకటన

పాట్నా జూలై 5 (యు ఎన్.ఐ)

ఆగస్టు 5వ తేదీన బులంద్‌షహర్‌లో ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ మహాసభ ప్రారంభం అయ్యేనాటికి విలీనీకరణ సమస్యపై అసంతృప్తులుగాఉన్న ఆ పార్టీ సభ్యులు తమతమ వైఖరులను మార్చుకొని పార్టీ జాతీయ వైఖరికి అనుకూలురుకాగల రన్న ఆశాభావాన్ని నేడు ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. గోరే ఇక్కడ వ్యక్తంచేశారు.

బీహారు అధికారంలో ఉన్నప్రగతివాద విధాయక్‌దళ్‌నుండి బయటికి రావలసినదిగా తమ పార్టీవారిని ఒప్పించడానికి శ్రీ గోరే ఇక్కడికి వచ్చారు. ప్రగతివాద విధాయక్‌దళ్‌నుండి విడిపోవలసినదిగా జాతీయకార్యవర్గం ఆదేశాన్ని పాటించ నిరాకరించిన వారు పార్టీని వదలిపోక తప్పదని ఒక వ్యక్తిగా గోష్ఠిలో శ్రీ గోరే హెచ్చరించారు.

జాతీయ కార్యవర్గం ఆదేశాన్ని ధిక్కరించి, ఇదివరకు తిరుగుబాటుచేసిన తొమ్మండుగురు శాసన సభ్యులలో ఎంతమంది నాయకత్వానికి విధేయులుగా మారారని విలేకరులు ప్రశ్నించగా పరిస్థితి మెరుగవుతున్నట్లు ఆయన ప్రకటించారు.

బీహారు విధాన సభలో ప్రజాసోషలిస్టు పార్టీ పన్నెండుమంది సభ్యులున్నారు. వారిలో ఇదివరకు 9 మంది తిరుగుబాటు చేశారు. బీహార్ విధానసభలో సి ఎస్ పి నాయకుడు శ్రీ హాసీబు రహమాన్‌కూడా పక్షతికగోష్ఠిలోఉన్నారు తొమ్మండుగురిలో ఇప్పటికి ఇద్దరు మనసు మార్చుకున్నట్లు ఆయన ప్రకటించారని రాష్ట్రపార్టీ కార్యవర్గం, జాతీయ కార్యవర్గం ఆదేశాన్ని పాటించడానికి నిన్న తీర్మానించినదని ఆయన చెప్పారు.

కేరళ విషయాన్ని ప్రస్తావించగా ఆమె విషయాన్ని ప్రత్యేక పరిస్థితిగా పరిశీలించి మినహాయించాలని కేరళ రాష్ట్రశాఖచేసిన అభ్యర్థనను జాతీయ కార్యవర్గం పరిశీలించగలదని శ్రీ గోరే అన్నారు

కార్యక్రమాలలో ఉభయపార్టీల విలీనీకరణ విషయమై ఏ విధమైన అభిప్రాయ భేదాలూలేవని, కొద్దిమంది శాసనసభ్యుల నుండి మాత్రమే వ్యతిరేకతలు వస్తున్నాయని శ్రీ గోరే స్పష్టంచేశారు.

ఎస్ ఎస్ పి,పి ఎస్ పి ల విలీనీకరణం వల్ల దేశంలో సోషలిస్టు శక్తుల బలపరచడం కోసం ఐ ఎస్ పి. రివల్షనరీపార్టీల వంటి మరికొన్ని పార్టీలు కూడా ముందుకురాగలవని శ్రీ గోరే అన్నారు

నూతనంగా ఏర్పడబోయే సమైక్య సోషలిస్టు పార్టీలో చేరదలచుకున్నపార్టీలు ఇదివరకటి తమ వైఖరులకు స్వస్తిచెప్పి, నూతన పార్టీవిధానాలను అనుసరించవలసి ఉండగలదని ఆయన స్పష్టంచేశారు

ఎస్.ఎస్.పి, మౌలిక విధానాలనుండి నూతనంగా ఏర్పడే సమైక్యసోషలిస్టుపార్టీ జారి పోయినట్లయితే ఎస్ ఎస్ పి మళ్లీ అవతరించగలదనిఎస్ ఎస్.పి.నాయకుడు శ్రీ రాజనారాయణ్ చేసిన ప్రకటనను ఆయన దృష్టికి తెగా, ఎస్. ఎస్ పి కి శ్రీ రాజ నారాయణ్ ఏకైక ప్రతినిధిగాడు అని శ్రీ గోరే ధీలో కిగా అన్నారు.

విలినీకరణ ఒప్పందాన్ని ఆమోదిస్తూ ఎస్ ఎస్ పి జాతీయ కమిటీ చేసిన ఏక గ్రీవతీర్మానానికి శ్రీ రాజనారాయణ్ కూడా భాగస్వామి.అని అక్కడేఉన్న ఎస్.ఎస్పి అధ్యక్షుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ అన్నారు.

కేరళ ఎస్. ఎస్. పి అధ్యక్షుని ప్రకటన

కోజికోడ్ (పి టి.ఐ) పి ఎస్.పి నాయకుడు శ్రీ పీటర్ అల్వారిస్ దౌత్యం విషయం కావడం అత్యంత దురదృష్టకరమైనదని కేరళ ఎస్.ఎస్ పి అధ్యక్షుడు శ్రీ ఆబూ వకటించారు.

విలినీకరణ ఒప్పందాన్ని జాతకు చెయ్యనందుకు రాష్ట్ర పి ఎస్.పి నాయకత్వంమీద జాతీయనాయకత్వం కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని శ్రీ ఆబూ అభ్యర్థించారు.

పి ఎస్.పి, జాతీయ నాయకత్వం ఒక వేళ మంత్రివర్గంలో కొనసాగడానికి ప్రత్యేక పరిస్థితిగా, కేరళ పి ఎస్ పి అనుమతించినట్లయితే రాష్ట్రంలో ఉభయపార్టీల విలినీకరణ జరుగగలదని ఆయన స్పష్టం చేశారు.

అగ్రవర్ణాల వైఖరి మారకపోతే ఆందోళన

వెనుకబడిన తరగతుల నాయకుల హెచ్చరిక

హైదరాబాద్ జూలై 5

స్వాతంత్ర్యం పొంది దశాబ్దాలు గడిచినా వెనుకబడిన తరగతుల వారి సమస్యలపట కొంత మంది అగ్రవర్ణాల వారు సానుకూలతని కాని, లేదా ప్రజాస్వామిక దృక్పథాన్ని కాని కలిగి ఉండకుండా వెనుకబడిన కులాల అణచివేతకు పూర్వపద్ధతులను కొనసాగిస్తున్నారని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ కాటం లక్ష్మీనారాయణ విమర్శించారు

ఈనెల 2వ తేదీన గాంధీభవన్‌లో ఏర్పాటయిన వెనుకబడిన కులాల విద్యార్థి ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, ఒక వేళ అగ్రవర్ణాల వారు తమ దృక్పథాన్ని మార్చుకోలేక పోయినట్లయితే తమ సమస్యల పరిష్కారానికి వెనుకబడిన వర్గాల వారు హింసాయుత మార్గాలను అవలంభించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు

సమాజంలో నేడు ఎదురౌతున్నభయంకర పరిస్థితులను ఎదుర్కొనడానికై ఈ వర్గాల విద్యార్థులు పోరాటం సాగించాలని ఆయన సూచించారు

దేశ జనసంఖ్యలో అధికశాతం ప్రజలు వెనుకబడిన వర్గాలకు చెందిన వారనే విషయం యదార్థమని,వారి సమస్యలు నిజరణశుద్ధిగా ప్రభుత్వాలదయాదాక్షిణ్యాలపై పడకుండా కేంద్రప్రభుత్వమే తగు చర్యలు గైకొని ఈ వర్గాలఅభ్యున్నతికై కృషిచేయాలని శ్రీ లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు.

విద్యార్థినాయకులు శ్రీయుతులు పి జి, సూరి, జి, మల్లేశ తదితరులు ప్రసంగించారు

శ్రీ జి. నత్యనారాయణ అధ్యక్షత వహించారు

ఈ నెల 9వ వారంలో ఇక్కడ వెనుకబడిన కులాల విద్యార్థుల రాష్ట్రస్థాయి సమ్మేళనాన్ని ఏర్పాటుచేయాలని ఒక తీర్మానం ఆమోదించారు,

ఈ క్రిందివారలో ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేశారు

శ్రీయుతులు ఆర్ కేశవరావు (అధ్యక్షుడు) వి జె. సూరి, ఎస్ సుభాష్, కె చిరంజీవిరావు, టి నాగయ్య (ఉపాధ్యక్షులు) ఎ శంకర్‌లీడర్, జి సుబాష్ ఎం సురేశ్ బాబు, కె నర్సింగరావు, (కార్యదర్శులు) జి సత్యనారాయణ, కె రమేశ్, వి వసంతరావు, జి రాజు, ఎం రామ్‌చందర్ (ప్రధాన కార్యదర్శులు) టి అశోక్ కుమార్, సు దర్శన్ ఎం అంజాకుమారి, వి సులోచనరాణి (సభ్యులు)

అబ్దుల్లా ప్రభృతులపై ఆంక్షల గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, జూలై 5 (యు. ఎన్ ఐ)

కాశ్మీర్ నాయకులైన షేక్ అబ్దుల్లా మీర్జా అఫ్జల్‌బేగ్, జి ఎమ్. షా పరోక్ష సంవత్సరం వరకూ కాశ్మీర్‌లో ప్రవేశించరాదని నిషేధిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసినది

కాశ్మీర్ ప్రభుత్వ ఉత్తర్వును నేడు మధ్యాహ్నం ఇక్కడ వారి నివాస భవనాల వద్దనే ఆ రాష్ట్ర పోలీస్ అధికారులు అందజేశారు

గత జనవరి నుండి వారిపై ఆనిషేధం విధించారు గత ఏప్రిల్ 5వ తేదీన జారీ చేసిన ఉత్తర్వు గడువు రేపటితో పూర్తి కానున్నందున నేడు కొత్త ఉత్తర్వుజారీ చేశారు.

కోడంగల్ ఆలయంలో లక్ష తులసి అర్చన

కోడంగల్, జూలై 5

కోడంగల్ బాలాజీనగర్‌లోని శ్రీ రుక్మాలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయములో ఈనెల 9వ తేదీన లక్షతులసి అర్చన మహోత్సవం జరుగుతుంది.

హెడ్‌క్వార్టర్స్ సదరన్ కమాండ్

సదరన్ కమాండ్‌లో పనిచేస్తున్న పెంతాలలోని వివిధ మిలిటరీ హెరాయిక్‌లకు పాలు, పిస్సు, పేపర్ బస్తా (ఎమ్ ఎస్)ల సరఫరాలకు సంబంధించిన కంట్రాక్టర్లుగా రజిస్ట్రేషన్ కలిగిన దరఖాస్తుదారులు మిలిటరీ హెరాయిక్ హెడ్ క్వార్టర్స్ సదరన్ కమాండ్ పూనాలోని వారు దరఖాస్తులు కోరుతున్నారు. పేర్కొన్న ఆయా ఉద్యోగాల సరఫరా జరిపిన వారలకే కేటాయింపు

davp-683 (394-71)

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (పన్నులశాఖ)

ప్రకటన

ఇందు మూలమున దిగువ తెల్పిన బాకాసములుగల యజమానులందరికి తత్ఫలితయదజేయనగా (పైర్ బిట్ అండ్ టాక్స్) బగీకానీ–1 4వ కాల విరోరియాలతో సహా ఒకటి లేదా ఎక్కువ అంతస్తులతో లాగబడు నట్టి స్ప్రింగ్‌తో 4చక్రాల బాహనాలు టాంగా కానీ II ఒకటి లేదా ఎక్కువ అంతస్తులతో లాగబడునట్టి స్ప్రింగ్‌తో 2చక్రాల టాంగా వక్కం III రెండు చక్రాల పక్కం జట్కా కానీ III రెండు చక్రా. జట్కా. రిండెంథ్ బండి స్కూటరుతో రిండెంథ్‌బండి స్కూటరుతో ఒకెద్దు బండి, ఒంటెద్దులబండి ఛేలా:– రిక్షా, రెండుచక్రాల లగ్గీ గుర్రు తగిలికొని వెళ్ళుటకు (మనుషులాగే) బండు, న్యూమాటిక్ టైర్లతో టాంగా. న్యూమాటిక్ టైర్లు లేని టాంగా, చేతిబండు, గుర్రం లాగే నీ:తిబండు స్ట్రీలు (వేలందార్లచేతి బండ్లు) ఇతర బండ్లు. వారిదు జంతువులకు 1971–72సంవత్సరానికి మున్సిపల్ వాహనాల పన్ను మరియు జంతువులపన్ను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం దారుషఫాలో (వాహనాల పన్ను) పన్నుల సర్కిల్ నెం: 1 అండ్ 2నల్లార్ పహాల్ పన్ను సర్కిల్ నెం:8 మరియు 9 హిమాయత్‌నగర్ పన్ను సర్కిల్ నెం:4 అండ్ 5 ఖైరతాబాద్, సికింద్రాబాద్ డివిజన్‌లలో క్రమంగా వసూలు చేయబడును

కావున వాహనాలు, జంతువులు కలిగియున్న స్వంతదారందరు యీ పకటన తేదీ నుండి 15రోజులలోపు వాహనాలు, జంతువుల పన్నులు చెల్లించవలసినదిగా కోరబడినది. గడువుదాటిన తర్వాత ఏ వాహనమైన లేదా జంతువైన మున్సిపల్ టోకెన్ లేదా పన్ను రసీదు లేకుండా ఎప్పుడైన ఏ ప్రదేశంలోనైనా సంచరించే యెడల హెచ్ ఎమ్ సి. 1955చట్టం (హైదరాబాద్ 1956చట్టం నెం II) ప్రకారం స్వాధీన పరచుకొని నిబంధనల ప్రకారం చర్య తీసుకోబడును.

సి ఎస్. శాస్త్రి, ఐ. ఏ. ఎస్
స్పెషల్ ఆఫీసర్: ఎమ్. సి. హెచ్.

రక్షణ మంత్రిత్వశాఖ

ఓపెన్ టెండర్ కార్యాలయం డిఫెన్స్ ఎస్టేట్స్ ఆఫీసర్ కాంప్లెక్స్ కార్యాలయం డిఫెన్స్ ఎస్టేట్స్ ఆఫీసర్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలకు సంబంధించిన పత్రాలు కలిగి ఉన్నవారు ఈ పత్రికా ప్రకటనలో పేర్కొన్న అభ్యర్థులకు విక్రయించబడి ఉన్నది: పేర్కొనబడిన అభ్యర్థులకు ఏ సంవత్సరాలు ఇందులోనే గోవా, దామన్‌అండ్ డయూల పూర్వపు పోర్చుగీస్ పౌరులుగా నివసించిన సంవత్సరాల వయస్సు నడవలంగాలదు ఎన్నైనా అభ్యర్థులు ఇందులోనివసించినా నికికెన మరియు దీర్ఘ నివాసుకు మార్చబడుదురు విద్యాయోగ్యతలు – పార్ట్ హ్యాండ్‌లో నిమిషానికి 100 పదములు. టైపింగ్‌లో నిమిషానికి 40 పదముల వేగంతో మెట్రిక్యులేట్ లేదా సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత జీతం రు: 130–5–160–8–200 ఇ.బి–6–240–8–280–10–300: వయస్సు: 18–24 సంవత్సరాల మధ్య ఉండవలెను.

దరఖాస్తులో (1) పేరు. చిరునామా (2) పుట్టినతేది ప్రదేశం. (3) జాతి (4) ఎలైన నిర్వహించిన/నిర్వహిస్తున్న పదవి ఉద్యోగాధికార్లపేర్ల వివరములు ఉద్యోగకాలం, పొందుచున్న జీతం అలవెన్సులు (5) శిక్షణ, అనుభవం. (6) షెడ్యూల్‌జాతి అభ్యర్థి అయినది. పేర్కొంటూ లెస్‌మెనియల్స్ సర్టిఫికెట్లు కాపీలు జతపరచగా దరఖాస్తులు చీఫ్ రెసిడెంట్ ఇంజినీర్, డిఫెన్స్ ఎస్టేట్స్ (ఎయిర్) కేరాఫ్ హెచ్ఎఎల్ కొరాపుట్ డివిజన్, పి ఒ పి డా–2 (ఒరిస్సా)కు 24–7–71 వరకు అందుతట్లు పంపవలెను. నర్వీసులో వున్నవారు దరఖాస్తులను అధికార్లద్వారా అందజేయవలెను–

DAVP-684(7)

సమైక్యకాలానికి జీతం ఇవ్వాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం అభ్యర్థన

హైదరాబాద్, జూలై 5

ఉపాధ్యాయులకు సమ్మెకాల మంతటికీ జీతాలుఇచ్చి ప్రభుత్వానికి అధ్యాపక వర్గానికిమధ్య వైషమ్యాలు తొలగడానికి తోడ్పడవలసిందిగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఒక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఉపాధ్యాయసంఘ కార్యవర్గం నిన్న మొన్న ఇక్కడ సమావేశమై సమ్మె అనంతర పరిస్థితిని సమీక్షించింది

సమ్మెకాలంలో వీరోచితపాత్రవహించినందుకు ఉపాధ్యాయులను కార్యవర్గం అభినందించింది

ముఖ్యమంత్రిదేసిన ప్రకటన చర్చలలో ఆయనఇచ్చిన హామీలకు అనుగుణంగా లేదని కార్యవర్గం వ్యాఖ్యానించింది

ఉపాధ్యాయులకు వేసవి సెలవులకు కూడాజీతం చెల్లించవలసిఉందనీ,సమ్మెకాలమన్న కారణంతో జీతం ఇవ్వకపోవడం అంటే. ఉపాధ్యాయులకు వేసవి సెలవులు లేకుండా చేసినట్లయినదనీ ఒక తీర్మానంలో పేర్కొన్నారు

ప్రధానకార్యదర్శి ఎ. రామనుజ్యారావు నివేదిక సమర్పించారు

సమావేశానికి శ్రీ జి. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

1971-72 ఒరిస్సా బడ్జెటులో 2 కోట్లు లోటు

భువనేశ్వర్, జూలై 5 (యు ఎన్.ఐ)

రాష్ట్రవిధానసభకు ఒరిస్సా ముఖ్యమంత్రి విశ్వనాథదాస్ నేడు సమర్పించిన 1971–72 సంవత్సర బడ్జెట్ రెండు కోట్ల ఒకలక్ష రూపాయల కొరతను సూచిస్తున్నది.

విశ్వనాథ్‌దాస్ కొత్త పన్నులు ఏవీ ప్రతిపాదికచలేదు. పెట్రోలు అమ్మకం పైన పన్నును పెంచడం, నీటి పన్ను మదింపు విధానంలోను సేకరణలోను కొన్ని మార్పులను ప్రవేశపెట్టడం, లాగ్గు ఇనుపఖనిజంగనుల రాయల్టీలను సవరించడంద్వారా ఈ లోటును భర్తీచేయనున్నట్టు ఆయన తెలిపారు.

కొత్తగా తీసుకొనబోయే ఈ చర్యలు 1969–70 నుండి తీసుకుంటున్న చర్యల వల్ల 1971–72లో 7 కోట్ల 98 లక్షల ఆదాయం ఉండగలదని ఒరిస్సా ముఖ్యమంత్రి అంచనా వేశారు

1971–72 సంవత్సరానికి ఆదాయం 337 కోట 75 లక్షలు ఉంటుందనికర్చు 372 కోట ఒక లక్ష ఉంటుందని అదిరంగా 38 కోట 26 లక్షలలోటు ఏర్పడగలదని బడ్జెట్‌లో అంచనా వేశారు

కేంద్రం ఇచ్చే ప్రత్యేక గ్రాంటుల ద్వారా ప్రజాశ్రేయతరంగా ఏర్పడే లోటులో 24 కోట 38 లక్షలు భర్తీకాగలదని, కేంద్రం వేసే అదనపు పన్నులలో వాటాగా 3 కోట్ల 65 లక్షలు లభించగలదని సవరించిన పన్నులవల్ల రాగల 7 కోట్ల 98 లక్షల ఆదనపు రాబడి బడ్జెటులో చూపించిన ప్రారంభ మొత్తం 26 లక్షలు కలుపుకొని బడ్జెటులో కొరత 2 కోట్ల ఒక లక్షకు తగ్గగలదని శ్రీ విశ్వనాథదాస్ వివరించారు.

విధానసభలో బడ్జెటును ప్రతిపాదిస్తూ ఇనుము లాగ్గుగనులపై రాయల్టీని పెంచమని కేంద్రప్రభుత్వాన్ని మొదటిమండి కోరుతున్నామని ఇటీవల సంవత్సరాలలో ఉక్కుధరలు కొన్ని వందల రూపాయలు పెరిగాయని కేంద్రప్రభుత్వం టన్నుకు ఒక రూపాయ చొప్పున రాయల్టీని పెంచడానికి విధాకరించుతున్నదని ముఖ్యమంత్రి తెలియజేశారు. భారత ప్రభుత్వం ఈ విషయమై సముచిత నిర్ణయం తీసుకుంటే రాయల్టిమీద రాష్ట్రప్రభుత్వానికి నలుబది లక్షల రూపాయలు రాగలవని ఆయన అన్నారు.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు
మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ
5-7-71

తెల్లజొన్నలు	90–00	105–00
తప్పి	85–00	90–00
పప్పు	75–00	80–00
పసుపు	85–00	135–00
కందులు	115–00	120–00
ఎర్రకందులుచిన్నవి	100–00	108–00
పెసలు	120–00	130–00
మినుములు	160–00	170–00
శనగలు	94–00	96–00
ఉలవలు	80–00	85–00
బెల్లము	125–00	140–00
నల్లబెల్లం	60–00	65–00
తుదలు	60–00	62–00
మక్కజొన్నలు	62–00	66–00
మిర్చి	325–00	385–00
చింతపండు	90–00	145–00
ఉలిగడ్డ	75–00	105–0–
ఉలిగడ్డ	20–00	25–00
గోధుమలు	90–00	110–00
కుసుమలు	109–00	110–00
నువ్వులు	235–00	270–00
ఇలాసి పలుకులుచిన్నవి	—	—
పెద్దవి	215–00	220–00
ఆముదాలు	184–00	187–00
పెద్ద తంది పప్పు	170–00	173–00
చిన్నతంది పప్పు	150–00	156–00
మినప పప్పు	246–00	248–00
పెసరపప్పు	150–00	155–00
శనగపప్పు	114–00	117–00
నిరిశనగపప్పు	140–00	145–00
రవియాల	240–00	261–00
ఇలాతికాయ	125–00	13–00

కె.ఎల్.ఎన్. ప్రసాద్ అధికార కాంగ్రెస్‌లో చేరిక

న్యూఢిల్లీ, జూలై 5 (యు. ఎన్. ఐ.)

అధికార కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం నేడు ముగ్గురు కొత్త సభ్యులను పార్టీలో ప్రవేశాన్ని అనుమతించింది

మన రాష్ట్రానికి చెందిన ఇండిపెండెంటు సభ్యులు శ్రీ కె. ఎల్ ఎన్ ప్రసాద్. గుజరాత్‌కు చెందిన ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నురేష్‌దేశాయ్, స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ యు ఎన్. మహేంద్రులకు ముగురికీ ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో ప్రవేశం లభించింది

లింగంపేట హైస్కూల్ విద్యార్థి సంఘం

నిజామాబాద్, జూలై 5

లింగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థి సంఘం కార్యవర్గానికి ఇటివల ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు; సి. హెచ్ రాజగోపాల్ కార్యదర్శి: యు. పోచయ్య. సహాయకార్యదర్శి: బి గోపాల్,సాంస్కృతికకార్యదర్శి: పి. పోచయ్య, ఆటలకార్యదర్శి: హుస్సేన్ ఖాన్, తెలుగు విభాగం కార్యదర్శి: జె. సత్యనారాయణ హిందీవిభాగంకార్యదర్శి: మహమ్మద్ ఇస్మాయిల్, ఆంగ్లవిభాగం కార్యదర్శి. యాదగిరిస్వామి.

హిందూమత ప్రచారానికి పరిషత్తు కార్యక్రమం

బెంగుళూరు, జూలై 5 (యు. ఎన్. ఐ)

హిందూమతాన్ని ఇతరులు అవగాహన చేసుకొనడానికి తోడ్పడే నిమిత్తం ప్రపంచంలోని అన్ని ప్రధాన హోటళ్ళలో భగవద్గీత ప్రతులు లభించే ఏర్పాట్లను హిందూ విశ్వ పరిషత్తు చేస్తుంది.

హిందూవిశ్వ పరిషత్తు పురోహితుల అవసరం

క్రీడాభూమి

కెంట్ క్రికెట్ పోటీలో భారత జట్టు దీనస్థితి

కౌంటర్‌బరీ, జూలై 5 (రాయిటర్)

408 పరుగులు సాధించి విజయలక్ష్మిని చేపట్టవలసినదిగా కెంట్ జట్టు భారత జట్టును నేడు సవాలుచేసినది

రెండవ ఇన్నింగ్స్‌లో కెంట్ జట్టు నాలుగు వికెట్ నష్టానికి 176 పరుగులు చేసి డిక్లేర్ చేసినది

కెంట్ స్కోర్ వివరాలు: మొదటి ఇన్నింగ్స్ ఎనిమిది వికెట్ల నష్టానికి 894 రెండవ ఇన్నింగ్స్ నాలుగువికెట్ నష్టానికి 176

భారత జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 163 కు ఆలౌట్

ఇండియా మొదటి ఇన్నింగ్స్ స్కోర్ వివరాలు ఈ విధంగా ఉన్నాయి

బెగ్ సి బాల్ బి షెపర్డ్ 48
జయంతిలాల్ సి నికోలాస్ బి గ్రహం 0
మన్‌కడ్ బి గ్రాహం 6
కిర్మాని బి గ్రాహం 17
నరేశాయి బి డై 5
విశ్వనాథ్ బి డై 0
సోల్కర్ నాట్‌ఔట్ 50
అబిద్ అలీ సి నాట్ బి పూమర్ 2
వెంకటరామన్ సి నాట్ బి షెపర్డ్ 6
బేది సి డెన్నెస్ బి షెపర్డ్ 6
చంద్రశేఖర్ సి జూలియన్ బి షెపర్డ్ 6
ఎక్స్‌ట్రాస్ 7

వికెట్ల పతనం: 1-0, 2-14, 3-40, 4-52, 5-52, 6-112, 7-121, 8-145, 9-155.

బౌలింగ్ వివరాలు:

డై	18-2-84-2
గ్రహం	17-4-60-3
పూమర్	12-5-20-1
షెపర్డ్	10-1-2-88-4
జాన్సన్	1-0-4-0

కెంట్ రెండవ ఇన్నింగ్స్

జాన్సన్ రనౌట్	18
నికోలస్ బి బేది	67
ఈల్హామ్ సి మన్‌కడ్ బి వెంకటరామన్	87
జూలియన్ బి వెంకటరామన్	0
పూమర్ నాట్‌ఔట్	10
షెపర్డ్ నాట్‌ఔట్	5

నాలుగు వికెట్ల నష్టానికి 176

వికెట్ల పతనం: 1-76, 2-131, 3-137, 4-168

బౌలింగ్ వివరాలు

అబిద్ అలీ	11-2-37-0
సోల్కర్	10-2-29-0
మన్‌కడ్	2-0-8-0
చంద్రశేఖర్	4-0-24-0
వెంకటరామన్	18-1-47-2
బేది	10-1-26-1

* * *

రహిమ్‌లీగ్ ఫుట్‌బాల్ పోటీలు వాయిదా

హైదరాబాద్, జూలై 5 (పి. టి. ఐ)

ఈనెల 9వ తేదీనుండి జరగవలసిన రహిమ్‌లీగ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ వాయిదా పడినది

తర్వాత తేదీ త్వరలో ప్రకటిస్తామని ఆంధ్ర ప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రకటించారు.

* * *

285 గంటలపాటు సర్వారామ సైక్లింగ్

కొల్లాపూర్, జూలై 5 (యు ఎన్ ఐ)

22 సంవత్సరాల వయస్కుడైన రామదేవ్ ఏకనాథ్ రవాన్ ఇక్కడివరుణ తీర్థ గ్రౌండ్స్‌లో నేడు 285 గంటల నిర్విరామ సైకిలింగ్ పోటీను విజయవంతంగా ముగించినప్పుడు చూడవచ్చిన పదివేలమంది జనం అయనపై బ్రహ్మాండమైన కరతాళ ధ్వనులతో ప్రశంసలను కురిపించారు.

రామదేవ్ ఇలా నిర్విరామంగా సైకిల్ త్రొక్కడం ఇది 254 వ సారి. ఆయన తన రికార్డును తానే అధిగమించారు

బాబాసాహేబ్ ఏకనాథ్ బెంద్రే అనే అతను అయనకు ఎంతగా సైకిల్ త్రొక్కారు

రవాన్ సైకిల్ త్రొక్కుతూనే కనుకప్పలో మూడిని నేరపైనుండి ఎత్తడం వంటి పిట్టలుకూడా చేశారు.

ఇక్కడినుండి విరిద్దరూ ముంబాయి వెళుతున్నారు.

* * *

సర్వీసెస్ క్రీడల పోటీల కార్యక్రమం

న్యూఢిల్లీ, జూలై 5 (పి టి ఐ.)

1971-72 సంవత్సరంలో సర్వీసెస్ క్రీడల పోటీలు జూలై 25 నాడు బెంగుళూరులో జరిగే ఫుట్‌బాల్ పోటీలతో ప్రారంభవుతాయి

ఈ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను వైమానిక దళం నిర్వహిస్తుంది

సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఈయేడు పడవల పోటీని, గోల్ఫ్ ఆటను కార్యక్రమంలో చేర్చలేదు. జిమ్నాస్టిక్స్ సైకిల్ తొక్కడం వంటివాటి విషయంలో తాత్కాలిక టోర్నమెంట్స్ జరుగుతాయి

ఈ పోటీలలో ఆగస్టు 11వ తేదీనాడు హైదరాబాద్‌లో బాస్కెట్‌బాల్ పోటీలు జరుగుతుంది. జూనియర్ ఫుట్‌బాల్, హాకీ బాక్సింగ్ పోటీలకు సంబంధించిన నిర్ణయం జరుగలేదు

* * *

ఫుట్‌బాల్ జట్టుకు గ్రౌండ్‌లోకి ప్రవేశం దొరకని స్థితి

కలకత్తా, జూలై 5 (యు ఎన్ ఐ)

మహమ్మదన్ స్పోర్టింగ్. ఈస్టర్న్ రైల్వే జట్టుమధ్య నేడిక్కడ హౌరా యూనియన్ - మహమ్మదన్ స్పోర్టింగ్ గ్రౌండ్సులో జరగవలసిన మ్యాచ్ ఈస్టర్న్ రైల్వే జట్టు సభ్యులకు లోనికి ప్రవేశం దొరకనందున రెండవసారి నిలిచిపోయినది.

బాటా జట్టు అర్యన్స్‌పైన 3-2, స్కోరుతో ఎంతో శ్రమించి విజయం సాధించినది.

కృష్ణగిరి నుండి సుబ్రహ్మణ్యం పోటీ

న్యూఢిల్లీ, జూలై 5 (పి.టి ఐ)

తమిళనాడులోని కృష్ణగిరి పార్లమెంటరీ నియోజకవర్గం ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ వక్షాన పోటీ చేయటానికై కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యమును కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నేడు నామినేట్ చేసింది.

శ్రీ యం. గౌండర్ రాజినామావల్ల ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరుగుతున్నది.

స్వతంత్ర పార్టీపై పీలుమోడి ఆశలు

బెంగుళూర్, జూలై 5 (యు.ఎన్.ఐ)

మైసూర్, గుజరాత్, రాజస్థాన్ విధాన సభ ఎన్నికలలో స్వతంత్రపార్టీకి అవకాశాలు మెరుగుగా ఉన్నాయని స్వతంత్ర ఎం పి శ్రీ పీలూమోడి నేడు అన్నారు.

సింహళానికి సుప్రీం కోర్టు ఏర్పాటు

కొలంబో, జూలై 5 (పి.టి ఐ)

వచ్చేవారం పార్లమెంట్‌లో పవేశపెట్టే ఒక శాసనాన్ననుసరించి సింహళానికి స్వంత సుప్రీంకోర్టు ఏర్పాటవుతుంది ఇదివరకు చివరి అపీలు ప్రీవీ కౌన్సిలకు చేయవలసి ఉండేది.

సర్వోదయ నాయకుడు ఆచార్య భైస్ మృతి

బొంబాయి, జూలై 5 (పి.టి ఐ)

సర్వోదయ నాయకుడు ఆచార్య భైస్ నేడిక్కడ మృతి చెందారు ఆయన కొంతకాలంగా అస్వస్థులుగా ఉన్నారు. ఆయన వయసు 8 సంవత్సరాలు

థాన జిల్లాలో ఆదివాసుల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి సల్పారు

థాన జిల్లాలోని బోర్డిలో ఆయన భౌతిక దేహానికి నేడు అంత్యక్రియలు జరుగుతాయి

పాత సామిల్లులకు లైసెన్స్ నిర్బంధంచేసే నిబంధన రద్దు

రాష్ట్ర హైకోర్టు తీర్పు

హైదరాబాద్, జూలై 5

సామిల్లుల చట్టానికి సంబంధించిన కొన్ని నిబంధనను రాష్ట్ర హైకోర్టు నేడు రద్దు చేసింది.

సామిల్లులు కొత్తగా నెలకొల్పదలచుకొన్నట్లు తెలుపుతూ దరఖాస్తు వ్రాసిన తరువాత వ్యవహారమోదాన్ని తెలిపే సమాధానం రాకపోయినా నెలరోజుల తరువాత మిల్లు నెలకొల్పడానికి ఈ నిబంధనలలో ఒక వైపు అనుమతిస్తూనే పాత మిల్లులు విధిగా లైసెన్సు తీసుకోవాలని మరో నిబంధనలో నిర్దేశించినందు వల్ల పాత మిల్లుల యజమానులకు అన్యాయం జరుగుతున్నది కాబట్టి ఈ నిబంధన రాజ్యాంగ విరుద్ధమని న్యాయమూర్తి శ్రీ వి. పార్థసారథి తన తీర్పులో వివరించారు.

తెనాలికి చెందిన శ్రీ నంచెంగరావు మరి కొంత మంది మిల్లు యజమానులు పెట్టుకొన్న దరఖాస్తును పురస్కరించుకొని ఆయన పైవిధంగా తీర్పు చెప్పారు

హరప్పా కాలంనాటి పాత్రల లభ్యం

భజ్, జూలై 5 [పి టి ఐ]

కేంద్రప్రాచీన కట్టడాల పరిశోధన బృందం జరిపిన త్రవ్వకాలలో 'సుర్‌కొటాడ' వద్ద హరప్పా సంస్కృతికి సంబంధించిన శిథిలాలు లభించాయి

మూడు మాసాలపాటు ఈ బృందం జరిపిన త్రవ్వకాలలో, బానలతో కూడిన మృణ్మయ పాత్రలు, ఇనుప రేకులు లభించాయి

నవంబరులో ఈ బృందం మళ్లీ త్రవ్వకాలు ప్రారంభించవలసినట్టు తెలుస్తున్నది

పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరాపట్ల ఎస్. ఎస్. పి. నిరసన

అమెరికా రాయబార కార్యాలయంవద్ద ప్రదర్శన

న్యూఢిల్లీ జూలై 5 (యుఎన్ఐ)

పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయరాదంటూ నిరసనగా ఎస్. ఎస్. పి కార్యకర్తలు నేడు ఇక్కడి అమెరికన్ రాయబార కార్యాలయం ఎదుట ప్రదర్శనలు జరిపారు

ఆ నిరసన ప్రదర్శనలో మహిళలు కూడా పాల్గొన్నారు. యాహ్యాఖాన్‌కు నిక్సన్‌కు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు.

పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా ఉపశమే నిలివివేయాలని, ముజీబ్ నాయకత్వాన కల అవామీలీగ్‌తో రాజకీయ పరిష్కారం కుదుర్చుకో వలసినదిగా యాహ్యాఖాన్‌పై ఒత్తిడి తేవాలనీ ఆప్రదర్శకులు కోరారు.

సుబ్రహ్మణ్యంఎన్నికకై లోక్‌సభ సభ్యత్వానికి తీర్థిగిరి రాజీనామా

న్యూఢిల్లీ, జూలై 5 (యు.ఎన్.ఐ)

తమిళనాడులోని కృష్ణగిరి నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికైన అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ టి. ఎన్. తీర్థిగిరి గౌండర్ ఈ నెల 2వ తేదీన తన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

పై వివరాన్ని స్పీకర్ శ్రీ జి ఎస్. ధిల్లాన్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

వాణిజ్యశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోక్‌సభకు ఎన్నికయ్యేందుకుగాను ఒక సీటాన్ని ఖాళీగా ఉంచటానికై శ్రీ గౌండర్ తన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలుస్తున్నది

పాకిస్తాన్‌కు రష్యన్ ఆయుధాలసరఫరాపై నేడు లోక్‌సభలోచర్చ

న్యూఢిల్లీ, జూలై 5 (యు. ఎన్. ఐ)

పాకిస్తాన్‌కు సరఫరా అయుధాలు సరఫరాచేసున్నట్లు వచ్చిన వార్తలను పురస్కరించుకొని నేడు ప్రతిపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానంపై రేపు లోక్‌సభలో చర్చ జరుగనున్నది

సి. ఎస్ పి. స్వతంత్ర, మితవాద కమ్యూనిస్ట్ సభ్యులు ఆ తీర్మాన ప్రతిపాదనకు నోటీసు అందజేసారు

లోక్‌సభలో చర్చ పూర్తి అయిన అనంతరం పార్లమెంటు సభ్యులు సోవియట్ రాయబార కార్యాలయానికి వెళ్ళి ఒక అభ్యర్థన పత్రం అందజేసారు స్వతంత్రపార్టీ చొరవ తీసుకుని ఆ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది

బంగ్లాదేశ్‌కు అనుకూలంగా అగ్రరాజ్యాల ప్రభుత్వాల అభిప్రాయాన్ని సమీకరించడానికిని మన ప్రభుత్వం జరిపిన యత్నాలన్ని పూర్తిగా విఫలమైనాయనీ, కేవలం స్వప్రయోజనాల కొసం రష్యా తదితర అగ్రరాజ్యాలు పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా కొనసాగిస్తున్నాయని

లోక్‌సభలోని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ పి కె దేవ్, మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు మధోక్ ప్రభృతులు నేడు వెర్వేరు ప్రకటనలలో విమర్శించారు

బంగ్లాదేశ్‌ను వెంటనే గుర్తించి, ఆ ఉద్యమాన్ని బాహాటంగా బలపరచాలనీ వారు విజ్ఞప్తి చేసారు

పారిశ్రామికవివాదాలలో మహారాష్ట్రకు అగ్ర తాంబూలం

న్యూఢిల్లీ, జూలై 5 (యు.ఎన్.ఐ.)

1970లో అన్నిరాష్ట్రాలు కేంద్ర ప్రాంతాలలోకన్నా మహారాష్ట్రలోనే పారిశ్రామికవివాదాలు అధికంగాఉత్పన్నమయినాయి

సమీక్షకాలంలో దేశంమొత్తం మీద 2828 పారిశ్రామిక వివాదాలు ఉత్పన్నంకాగా వాటిలో 588మహారాష్ట్రలోనే, మహారాష్ట్ర తర్వాత పశ్చిమబెంగాల్‌లో 40 పారిశ్రామిక వివాదాలు విచారణకు వచ్చాయి

మహారాష్ట్రలో ఉత్పన్నమైన పారిశ్రామిక వివాదాలు 20,888 మంది కార్మికులకు సంబంధించినవి పశ్చిమబెంగాల్‌లో ఉత్పన్నమయినవి 5,09,247 మంది కార్మికులకు సంబంధించినవి.

శాల్యూట్ ప్రయోగాలు కొనసాగిస్తామన రష్యా శాస్త్రజ్ఞుని ప్రకటన

మాస్కో, జూలై 5 (ఎ. పి.)

సోయుజ్-11 రోదసీ యాత్రికులు గత వారం దురదృష్టవశాత్తు మృతిచెందినప్పటికీ, ఈ దశాబ్దంలో మరిన్ని శాల్యూట్‌లను నిర్మించి అంతరిక్షంలో పరిశ్రమింపజేస్తామని సమూల సోవియట్ అంతరిక్ష శాస్త్రజ్ఞుడు టోరిస్ పెట్రోవ్ చెప్పారు

రోదసీయాత్రికులమృతికి కారణాలేమో ఆయన వెల్లడించలేదు

సోయుజ్‌నౌకల అనేక అంతరిక్ష యాత్రికులు సురక్షితంగా తీసుకువచ్చాయని అయితే ఇటువంటిమహా త్వర యత్నాలలో ప్రమాదాలు జరగవని చెప్పజాలమని ఆయన అన్నారు.

తుపాకుల బెదురుతో పరిపాలన సాగదు

బంగ్లా గుణపాఠాలపైఇందిరాగాంధి ఉద్ఘాటన

లక్నో, జూలై 5 [పి.టి ఐ]

తుపాకుల బలంతో ఏ దేశమూ పరిపాలన సాగించలేదని బంగ్లాదేశ్ ప్రజా వెల్లున రుజువుచేసినదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మొన్న ఇక్కడ అన్నారు

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం లేదనీ అక్కడ ప్రభుత్వ పాలకులకు ప్రజలతో సంబంధంలేదనీ ప్రధాని అన్నారు.

పాకిస్తాన్ సైనికపాలకులు అధికారాన్ని ప్రజలకు అప్పగించకపోతే ప్రపంచంలో ఎవ్వరూ ఆ దేశాన్ని రక్షించలేరని ఆమె అన్నారు.

నైతికవిలువల పతనం నిరోధానికి మార్గాల అన్వేషణకై కన్వెన్షన్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

రాజకీయ వాదులలో పౌరుల సిబ్బందిలోను నైతిక విలువల పతనాన్ని అరికట్టడానికై అవలంబించవలసిన చర్యలను నిర్దేశించడానికై వచ్చేనెల 8 వ తేదీన ఇండోర్‌లో గాంధీ శాంతి సంస్థ ఆధ్వర్యాన సమ్మేళనం జరుగుతుంది

ఈ కన్వెన్షన్‌లో దేశంలోని సుప్రసిద్ధ మేధావులు, అధ్యాపకులు. రచయితలు న్యాయవాదులు. తత్వవేత్తలు, రాజకీయ వేత్తలు పాల్గొంటారనీ మన సమాజాన్ని పీడిస్తున్న పెక్కు రుగ్మతల నివారణోపాయాన్ని కనుగొనడానికై తన సమావేశంలో ప్రయత్నిస్తారని కన్వీనర్ శ్రీ రామేశ్వర దయాళ్ తెలియజేసారు.

జవానుకు కోర్టు శ్రద్ధాంజలి

బొంబాయి, జూలై 5 (యు.ఎన్ ఐ)

బొంబాయి సెషన్ కోర్టులో నేడు సాయాజీరావు అనే జవాను హఠాత్తుగా గుండెపోటువల్ల పడిపోయి మరణించాడు అప్పుడు కేసు విచారిస్తున్న జడ్జి శ్రీ పద్మి కోర్టును వెంటనే వాయిదా వేశారు మధ్యాహ్నం కోర్టు తిరిగినమావేళంకాగానే 22ఏళ్లపాటు కోర్టుకు సేవ చేసినందుకు సాయాజీరావు స్మృతికి ఒక నిమిషం మౌనం పాటించి శ్రద్ధాంజలి పలికినది.

సాయాజీరావుకు భార్య ఏడుగురు పిల్లలు ఉన్నారు.

ఫిజీలో భారత నూతన హైకమిషనర్ అధికార పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, జూలై 5

ఫిజీద్వీపులలో భారత హైకమిషనర్‌గా నియమితులైన శ్రీ భగవాన్‌సింగ్ గత నెల 30వ తేదీన తమ అధికార నియామక పత్రాలను ఫిజీ గవర్నర్ జనరల్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వనంగిగూ శ్రీ భగవాన్ సింగ్ ఫిజీ భారతదేశాల మధ్య సహకారం పెంపొందించ చెయ్యడానికి కృషి జరుగగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు

అప్పారెడ్డిగూడెం వద్ద నదిపై వంతెన నిర్మాణం

మహబూబ్ నగర్ జూలై 5

షాద్‌నగర్ తాలూకా అప్పారెడ్డిగూడెం సమీపంలో ఉన్న నదిపై 75 వేలు రూపాయల వ్యయంతో నిర్మించిన వంతెనకు గత బుధవారంనాడు జిలావరిషత్ చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి పౌరులోత్సవం చేసారు. ఈ చిన్న నదిని దాటడానికి ఇంతకు పూర్వం గ్రామస్థులకు చాలా ఇబ్బంది కలగుతూ ఉండేది

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఎమ్. అనదులా నయీద్, పథాన పరిషత్ సభ్యుడు శ్రీరామ్ దేవ్‌రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

హాంగ్‌కాంగ్‌లో భారత నూతన కమిషనర్ నియామకం

న్యూఢిల్లీ, జూలై 5

భారత విదేశీ వాణిజ్యమంత్రిత్వశాఖ తాలూకు డైరెక్టర్ శ్రీ లక్ష్మీనరసింహా రంగరాజన్ హాంకాంగ్‌లో భారత నూతన కమిషనర్‌గా నియమితులు అయ్యారు అంతకుముందు ఈ పదవిలో శ్రీ వెంకట సిద్ధార్థారావు పనిచేశారు శ్రీ రంగరాజన్ త్వరలో తమ నూతన పదవీ స్వీకారం చేయగలరని ఆశిస్తున్నారు.

రోదసీ యాత్రికుల మృతిపట్ల చౌ-ఎన్-లై సంతాప సందేశం

టోక్యో, జూలై 5 (ఎ.పి)

చైనా ప్రధాని చౌఎన్‌లై సోవియట్ రోదసీ యాత్రికుల మృతి పట్ల తీవ్ర సంతాపం వెలిబుచ్చుతూ సోవియట్ ప్రధాని కొసిగిన్‌కు సానుభూతి సందేశం పంపినట్టు పత్రికా వార్తాసంస్థ ప్రకటించింది.

కేంద్ర రాష్ట్ర సంబంధాలపై ముఖ్యమంత్రుల పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 5 (పి టి ఐ)

కేంద్రరాష్ట్ర సంబంధాలగురించి పరిపాలనా సంస్కరణల సంఘం సమర్పించిన సిఫార్సులపై ఒకనిర్ణయం తీసుకునేముందు కేంద్రం ఆ సిఫార్సులను ముఖ్యమంత్రుల సమావేశం ముందు ఉంచుతుందని తెలుస్తున్నది.

ఆ సమావేశానికి తమిళనాడు ప్రభుత్వము అభిప్రాయాలను ఇతరరాష్ట్రాల అభిప్రాయాలనుకూడా సమర్పించారు. సమావేశానికి తేదీ నిర్ణయం మేమీ జరుగలేదు. కేంద్రంకూడా ఈ సమస్యపై తనఅభిప్రాయాలను రూపొందించలేదు.

రోదసీ యాత్రికుల మృతిపట్ల చౌ-ఎన్-లై సంతాప సందేశం

టోక్యో, జూలై 5 (ఎ.పి)

చైనా ప్రధాని చౌఎన్‌లై సోవియట్ రోదసీ యాత్రికుల మృతి పట్ల తీవ్ర సంతాపం వెలిబుచ్చుతూ సోవియట్ ప్రధాని కొసిగిన్‌కు సానుభూతి సందేశం పంపినట్టు వార్తాసంస్థ ప్రకటించింది.

కొత్తగా వచ్చాయి!
ప్యూర్ చిఫన్
ఫైయిసి-ప్రింటెడ్
పెడెడ్-పాట్ కలరు
చీరెలు
ఫ్యాషన్స్
బషీర్‌బాగ్, హైదరాబాద్
(లేడీ హైదరీక్లత్ ఎదుట)


సమస్త స్త్రీ పురుష వ్యాధులకు DR. M. H. KHOKHAR (Sexologist), R.M.P. అత్యంత మూత్రం మధు మేహం శుక్ర నష్టం, దాంపత్య సౌఖ్యము లేక పోవుట, సుఖవ్యాధులు. మొదలగు వ్యాధులకు సంప్రదించండి మోడరన్ అమెరికన్ మెథడ్‌చే బాగు చేయబడును.
DR. KHOKHAR,
Dispensary.
Ist Floor,
Opp: Deepak Mahal,
Narayanaguda, Hyderabad.
KHAN & SONS

ఆంధ్రప్రదేశ్‌లో మొదటి డిస్పెన్సరీ

పెండ్లి తరువాతనైనా మీ కెట్టి కారణము వల్లనైనా స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చినయెడల 48 సంవత్సరముల అనుభవమును పరిశోధనమును పొందిన డా॥ కొహోన్ (GOVT REGD) గారిని సంప్రదించిన కొలయో పనమును పొందగలరు మీ కెటి సంకోచము అవసరములేదు కొపదములతోపాటు విద్యుత్ యంత్రములతో గూడా చికిత్స అందబడును చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును సంప్రదించు వేళలు ఉదయం 9 గం॥ నుండి రా॥ 7 గం॥
కుర్షీద్ మెడికల్ హాల్ Estd. 1947
మోజంజాహి మార్కెట్ వద్ద ప్రిమియరీ ట్రిర్స్ కంపెనీ ఎదుట
నుక్కడంజాహిరోడ్ హైదరాబాద్ ఫోన్ 5229
(Khan & Sons)

జలుబులు, ఫ్లూను గూర్చిన ముఖ్య విషయాలు వాటిని ఎదుర్కొను విధములు

"అనాసిన్ ఎంతో సహాయంగ ఉంటుంది" అంటున్నారు నర్స్ ఏంజెలా ఫెర్నాండెస్

సంక్రమణ: జలుబులు, ఫ్లూ ఉన్న మనిషినుండి గాలిలో కొనిపోబడు విషపు నీటి (వైరస్) తుంపరులవల్ల జలుబులు, ఫ్లూ వస్తాయి. మామూలుగ ఈ వైరసులను ఎదిరించు శక్తి మీ శరీరమునకు ఉన్నది. అయితే, అతి ప్రయాస, లేక పోషణ చాలమి వలన మీ శరీరము బలహీనమయి, రోగమును అడ్డుకొనే దాని శక్తి తగిపోతుంది.

లక్షణాలు: తల బారము, తల నొప్పి, కారెడు ముక్కు, జలుబుకు ప్రథమ చిహ్నాలు. సుమారు 18 నుండి 72 గంటల లోపున ముక్కులోనుండి చిక్కని, పసుపురంగు స్రవణము ఆరంభమవుతుంది.



కెమటపోయుట, లేక వణకుడు సాధారణంగ ఫ్లూవస్తుందని హెచ్చరించు లక్షణాలు. వీని తరువాత అలుపు, బలహీనత, ఒడలంతా నొప్పులు, ఆకలి లేమి, మాంద్యము తలనొప్పి, చలి రాగలవు. పొడి దగ్గు, లేక గొంతుకనొప్పికూడ ఉండవచ్చును.

కోలుకొనుట: సాధారణంగ, 2 లేక 3 రోజులలో మీరు కోలుకొంటారు. కొన్ని సమయాలలో, కోలుకొనుటకు ఇంక ఎక్కువ కాలం పట్టుతుంది.

చిక్కులు: వెంటనే నివారించక పోతే, ఫ్లూ న్యుమోనియాకు, శ్వాస మార్గపు పై భాగములలో, చెవులలో, ఊపిరితిత్తులలో రోగ సంక్రమణకు దారి తీస్తుంది. ఫ్లూ వచ్చినా, ముమ్మరమైన జలుబు చేసినా మీ డాక్టరు దగ్గరకు వెళ్ళండి.

మాపు (ఇమ్యూనిటీ) లేదు: తగు శ్రద్ధ తీసుకొనని యెడల, జబ్బు మళ్ళీ ముమ్మరించే అవకాశము ఉన్నది. తరువాత కాపుదలలు తీవ్రంగ ఉంటాయి.

మీరు ఏమి చేయవలెను:

1 మీ ఇంటిలో ఎవరికైనా ముమ్మరమైన జలుబు, ఫ్లూ ఉంటే, అతడు వేరుగా ఉండి విశ్రాంతి తీసుకొనవలెను. వీలైనంతవరకు, అతడు ఇతరులనుండి వేరుగా ఉండవలెను. అతని బట్టలను—ముఖ్యంగా రుమాళ్లను, పరుపులను—అతడు కోలుకొన్న తరువాత క్రిమినాశక మందులో శుభ్రపరచవలెను

2 గదులను గాలికి తెరవగా ఉంచండి.

3. రోజుకు కనీసం రెండు తరచలు అంటిసెప్టిక్ ద్రవములో, లేక, ఉప్పు నీళ్ళలో గొంతు కడుగుట ఉపయోగకరము.

4. పొంగబెట్టిన నీళ్ళను త్రాగండి. వేరే పానీయములు కూడా. ముఖ్యంగా నారింజ లేక నిమ్మ రసము, ఎక్కువగా త్రాగండి పుష్టికర ఆహారములను తినండి ప్రయాస పడవద్దు. వీలైతే, అతనంగా విశ్రాంతి తీసుకోండి.

అనాసిన్ మీకు సహాయం చేయగలదు:

అనాసిన్ జలుబులు, ఫ్లూలయొక్క నొప్పులను నివారించి, ఆరోగ్యతను తగ్గిస్తుంది. అనాసిన్ శక్తిగలది—ప్రపంచమంతటా డాక్టరు విపరము చేయు నొప్పి నివారిణి అనాసిన్‌లో ఎక్కువగా ఉన్నది. అనాసిన్ నమ్మకమైనది—డాక్టరు ఇచ్చే మంచి మందువలె అది సంతులితము చేయబడిన సమ్మిశ్రణము. జలుబు, ఫ్లూలయొక్క మొదటి హెచ్చరిక లక్షణాలు కనబడగానే, అనాసిన్ కొంచెం నీళ్ళతో రోజులో నాలుగు సార్లు తీసుకోండి.

శక్తిగల, నమ్మకమైన
అనాసిన్
భారతదేశంలో ఎక్కువగా అమ్ముడుపోయే నొప్పినివారిణి
4 విధాలుగా పనిచేస్తుంది
Regd. User of TM: Geoffrey Manners & Co., Ltd.
A-36

ఒకే ఉతుకులో 3 దశలుగా పనిచేసి...

డెట్ బట్టలను ఎక్కువ తెల్లగా ఉతుకుతుంది
—ఏ యితర పౌడరు కంటె
ఎలా చేస్తుందో ఎందుకు చేస్తుందో చూడండి:
1వ. దశ: డెట్ లోగల ఒక ప్రత్యేకమైన పదార్థము బట్టలోనికి త్వరగా చొచ్చుకొనిపోయి, బాగా అంటుకొని ఉన్న మట్టిని కూడ వదలిస్తుంది—బట్టలు శుభ్రపడతాయి.
2వ. దశ: డెట్ మట్టిని వదలించిన తరువాత దానిని బట్టకు మళ్లీ అంటుకోకుండా చేస్తుంది—దుస్తులు శుభ్రపడతాయి, శుభ్రముగా ఉంటాయి.
3వ. దశ: డెట్ బట్టలకు అదనపు తెల్లదనమును కలిగిస్తుంది—బట్టలు పూర్వము కంటె ఎక్కువ తెల్లగా ఉంటాయి!
(మీ వేక తెలుపునే పదార్థమును చేర్చనక్కర లేదు)
డెట్‌ను నేడే కొనండి!
న్యూఏజ్ ఆయిల్ మిల్స్, బొంబాయి

సూడాన్‌లో ఒవాణా ఏర్పాట్లు కూడా సమస్యా పరిష్కారంలో భాగమే

పశ్చిమాసియా వివాదం విషయంలో రష్యా ఈజిప్‌ల సంయుక్త ప్రకటన

(కైరో, జూలై 5 రాయిటర్)

సూయజ్‌కాలువలో నౌకా రవాణా ఏర్పాట్లకు, అవకాశం కల్పించే విషయం కూడా మొత్తం పశ్చిమాసియా సమస్య పరిష్కార యత్నాలలో భాగంగానేఉండాలని రష్యా ఈజిప్‌లు మరోసారి స్పష్టం చేసాయి.

ఉభయదేశాల విదేశాంగ మంత్రుల మధ్య మాస్కోలో చర్చలు జరిగిన అనంతరం జారీచేసిన సంయుక్త ప్రకటనలో పై విషయాన్ని స్పష్టం చేసారు.

అమెరికా నుండి రాజకీయ ఆర్థిక, సైనిక సహాయం లేకపోతే ఇజ్రాయిల్ దురాక్రమణ విధానాన్ని కొనసాగించజాలదని కూడా ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

ఆక్రమిత ప్రాంతాలనుండి ఇజ్రాయిల్ సేనల ఉపసంహరణ పాలస్తీనా ప్రజల హక్కుల రక్షణ మొదలైన అన్ని సమస్యలు పరిష్కారం కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

ఐక్యఅరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి రియాద్ సోవియట్ కమ్యూనిస్టుపార్టి నాయకుడు బ్రెజ్నేవ్‌తో కూడా చర్చలు జరిపారు.

మలేరియా నిర్మూలన కార్యక్రమాలపై బూర్గంపహాడ్‌లో చర్చ

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, జూలై 5

బూర్గంపహాడ్ కొత్తగూడెం తాలూకాలలో 1971 జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమాలను చర్చించేందుకు జిల్లాఅధికార్లు రెండు తాలూకాలోని సర్పంచ్‌లు గ్రామాధికారు బూర్గంపహాడ్ సమితి అధికారులతోసమావేశమై పై నిర్మూలన కార్యక్రమాలను క్షుణ్ణంగా చర్చించారు సమావేశానికి జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ పి. శ్రీధరావు అధ్యక్షత వహించారు

బూర్గంపహాడ్ సమితిఅధ్యక్షులు శ్రీ సీతారామయ్య వైద్య శాఖకు మలేరియా నిర్మూలనలో తోడ్పడ వలసిందిగా సర్పంచ్ ఇవ్వ కోరారు

జిల్లా మలేరియా యూనిట్ అధికారి డాక్టర్ సాలమన్ రాజు మలేరియా వ్యాధి ఎలావ్యాపిస్తుందో, దానిని అరికట్టే విధానాలను వివరీకరించారు ప్రజల తోడ్పాటును కోరారు

ముందు డాక్టర్ బి. కృష్ణమూర్తి మెడికల్ ఆఫీసర్ ఆహ్వానితులకు స్వాగతం పలికారు

బూర్గంపహాడ్ బ్లాక్ వివరజాధికారి, గ్రామాలలో మందుల పెట్టెల సరఫరాను అమలుజేయవలసిందిగా కోరారు.

పరిశీలనా దృష్టి ఫలితమైన ప్రేరణతో సాహిత్య సృష్టి

హైదరాబాద్ జూలై 5

మొన్న ఇక్కడ యువరచయితల సమితి ప్రారంభోత్సవం జరిగింది ప్రతి ఆదివారం పెద్దల ముందు ఒక గ్రంథాన్ని సమీక్ష ఏర్పాటు చేస్తామని కార్యదర్శి వోలేటి రామకృష్ణ, సమితి అధ్యక్షుడు అయిదార్లు సభకు వివరించారు తెప్పారు.

ఈ ప్రారంభోత్సవంలో మంజు శ్రీ ప్రారంభోపన్యాసమిస్తూ "రచయితలు సమాజాన్ని పరిశీలనా దృష్టితో చూసి ప్రేరణతో రచనలు చేయా"లని ఉద్బోధించారు

ప్రసిద్ధ నవలా రచయిత్రి శ్రీమతి పరిమళా సోమేశ్వర్ తమ ప్రసంగంలో రచయితలు సంఘంలో గట్టిపట్టున్న ఎత్తుపాడానికి భయపడరాదని ఉద్బోధించారు

"నేను వకనుకాను వర్కరిని" అని తన జీవితాన్నే శ్రీ శేలాపీ రాజు ఉదాహరణగా చూపారు "నిర్మాణాత్మకంగానే రచనలు చెయ్యటంలోనే గొప్పతనంవుందని" శ్రీ కోవి రామారావు తమ అధ్యక్షోపన్యాసంలో అన్నారు

శ్రీ జి యస్ ఆశోక్, శ్రీ యస్ రాములు శ్రీ వి కె జగన్నాథం, శ్రీ జి రాములు శ్రీ వలకల నరసింహం, శ్రీ మూర్తిగారి జనార్దన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు శ్రీ వోలేటి రామకృష్ణ వందన సమర్పణ చేయగా జాతీయ గీతంతో సభముగిసింది

అనంతపురం నక్సలైట్ల నిరశనదీక్ష విరమణ

అనంతపురం, జూలై 5

అనంతపురంజిల్లా నల్లచెరువు నక్సలైట్ కేసుజిలాకోర్టుకు విచారణకువచ్చింది ఇక్కడ సబ్‌జైలులోవున్న శ్రీడి. వెంకటరెడ్డి, శ్రీ రామిరెడ్డి అనే ఇద్దరు తమను అనంతపురం సబ్ జైలునుండి తాడిపత్రి సబ్ జైలుకుమార్చి వేరుచేసినందుకు నిరసన వ్రతంచేశారు. ఈ విషయం జిల్లా సబ్ జడ్జి దృష్టికి తీసుకరాగా వారిని వెంటనే అనంతపురం మార్చునట్లు ఉత్తర్వు చేసారు

అనంతపురం సబ్ జైలులోకూడా శ్రీ డి. వెంకటరెడ్డి, శ్రీ మల్లేశ్వర్, శ్రీ రామిరెడ్డి, శ్రీ వీరన్న తొమ్మిదిరోజులు నిరసన వ్రతం చేశారు.

గతనెల 30న 'సారథి' వారపత్రిక సంపాదకులు శ్రీ యం. వీ.రంగనాయకులు జడ్జిని కలుసుకుని సబ్ జైలులోనున్న నిందితుల కోరికలను పరిశీలించాలని అభ్యర్థించారు సబ్‌జడ్జి దీనిపై పరిశీలనజరిగా తమకు, ఆహారపదార్థాలు సరిగా యివ్వడంలేదని నిందితులు తెలియజేసారు. సబ్‌జడ్జి వెంటనే ఆహారపదార్థాలున్నతమంగా ఇవ్వించే ఏర్పాటుచేస్తామని హామీ యిచ్చినమీదట వారు నిరసనవ్రతం విరమించారు.

నల్లచెరువు దోపిడికి సంబంధించిన కేసు ఆగస్టు 2వ తేదీకి వాయిదా వేసారు.

ఆర్.టి.సి.మజ్దూర్ సంఘ నగరశాఖ నూతన కార్యవర్గం

హైదరాబాద్, జూలై 5

రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ మజ్దూర్ సంఘం నగరశాఖ 4వ వార్షిక సమ్మేళనానికి, కార్పొరేషన్‌లోని ఆపరేటర్స్ విభాగ డైరెక్టరు శ్రీ పి వి అనంతబిటపల ప్రారంభోత్సవం చేసారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ పి రామమోహన్ అధ్యక్షత వహించారు

సంఘాధ్యక్షుడుగా శ్రీ జార్జిఫెర్నాండెజ్ ఉపాధ్యక్షుడుగా శ్రీ బి.దేవిలాల్ పిట్టి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి రామమోహన్ రావు తిరిగి ఎన్నికైనారు

నగరశాఖ ఉపాధ్యక్షుడుగా శ్రీ మహమూద్‌ఖాన్, కార్యదర్శిగా శ్రీ కె.ఎస్ రెడ్డి ఎన్నికైనారు.

ప్రభుత్వ స్థలాలపై ఆక్రమణల తొలగింపు బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూలై 5 (యు ఎన్ ఐ)

పట్టణాల్లోని ఆక్రమ ఆక్రమణల తొలగింపుబిల్లును ఇవాళ లోక్‌సభలో ప్రవేశ పెట్టారు.

ఆక్రమణదారులనుండి అదే, పరిహారం వసూలుచేయడానికి బిల్లుద్వారా అవకాశం కలుగుతుందని. పూర్వప్రచారంలోకొన్ని నిబంధనలను సవరించారు కొట్టివేసినందువల్ల కొత్త బిల్లు ప్రవేశపెట్టవలసివచ్చిన దని గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ బి కె గుజ్రాల్ శ్రీ శశిభూషణ్ ప్రశ్నకుసమాధానంగా చెప్పారు.

ఢిల్లీఒక షాహదరాలోనే 2700 ఇళ్ళు ఈ విధంగా ఆక్రమంగా ఆక్రమించుకున్నస్థలాలలో ఏర్పాటారని బాలావరకు ఢిల్లీపాలకమండలి అనేక ఆక్రమణలను తొలగించినదని కొందరు కోర్టుకుకువెళ్లారని మంత్రిచెప్పారు

పీడన శక్తి లోపం వల్ల అంతరిక్ష యాత్రికుల మృతి?

మాస్కో, జూలై 5 (ఎ.ని)

సోయుజ్-11 యాత్రికులు కార్లోవ్, వోల్కొవ్, పత్సయేవ్‌ల మృతికి కారణాలపై సోవియట్ యూనియన్ ఇంకా ఏమీ నిర్ధుష్టంగా ప్రకటించలేదు.

అయితే సోయుజ్ కేబిన్‌లో వీరనుకి అకస్మాత్తుగాతగ్గిపోవడం, ప్రాణవాయువు సరఫరా లోపించడంవల్లనే కారణమని ప్రభుత్వం నియమించిన ప్రత్యేక వైద్యుల సంఘం తీర్మానించినట్లు కొన్ని వర్గాలవల్ల తెలిసింది.

అయితే ఇది ఎలా జరిగాయో తెలియదు

భూమిపైదిగే సోయుజ్ కేబిన్ పరిభ్రమణ శకటంనుండి విడిపోయేటపుడు కొద్దిగా దెబ్బతిని ఉంటుందని. ఇదిభూమి వాతావరణంలోనికి ప్రవేశించినపుడు బాగా పెరిగిపోయి ఉంటుందని ఇక్కడ విదేశ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. దీనివల్ల పీడనశక్తి ప్రాణవాయువుల సరఫరాలలో లోపం సంభవించి ఉంటుంది

శాల్యూట్ భవితవ్యంపై వెంటనే నిర్ణయం గైకొనని పక్షంలో అది భూమివాతావరణంలోపడి నాశనమయ్యే ప్రమాదం ఉన్నదని ఈ శాస్త్రజ్ఞులు అంటున్నారు

శాల్యూట్ పర్యటనశాలను ఎటుకు మార్చనిపక్షంలో ఇది దగ్గమైపోయేప్రమాదం ఉంది.

గత పదిరోజులలో ఇది 19 కిలోమీటరు కిందికి వచ్చింది.

రోదసిలో ఎక్కువకాలం గడపడం వలనే అంతరిక్ష యాత్రికులు మృతిచెందారని భావించిన పక్షంలో శాల్యూట్‌ను రక్షించే నిమిత్తం ఈసారి తక్కువకాలం రోదసిలో ఉండేవిధంగా యాత్రికులను పంపవచ్చునని అనుకుంటున్నారు.

లండన్: [రాయిటర్]

సోయుజ్-11 తిరిగిరాగానే మరికొందరు అంతరిక్ష యాత్రికులతో సోయుజ్-12ను ప్రయోగించాలని సోవియట్ యూనియన్ భావించినదని అయితే సోయుజ్-11 యాత్రికుల దుర్మరణం తరువాత దానిని వాయిదా వేసారని నందే టెలిగ్రాఫ్ పత్రిక ప్రకటించింది.

పంటలు లేనందున పెరంగల్ జిల్లా రైతుల ఆందోళన

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, జూలై 5

వర్షాలు లేనందున వరంగల్ జిల్లా రైతులు ఆందోళన చెందుతున్నారు

వితనాలు దక్షిణకాలంలో 'రోహిణి' కార్తెలో తగినంత వర్షాలు కురిసాయి. కాని మృగశిర అరుదు. కార్తెలో మాత్రం వర్షాలులేనందున మొలకెత్తిన వితనాలు దెబ్బతినడమేగాక మొలకెత్తిన వితనాలు చచ్చిపోతున్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు కొన్ని ప్రాంతాలలో నారు పోసుకూడా వర్షాలు లేనందున ఎండిపోతున్నాయి. ఒక వారం రోజులనుండి రైతులు ఆకాశం దిక్కు దృక్కులు సారించి వర్షాలకోసంఎదురుచూస్తున్నారు

జిలాలోని చెరువులో కొన్ని నీటితో నిండిఉన్నాయి.

జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలోబావులు ఇప్పటికీ నీరు అందనందున పంచి నీటికి కూడ నోచుకోలేని స్థితిఏర్పడినది

ఈ వాతావరణానికి తోడు జీవిలాపనర పనులు, ఆహార దాన్యాల రవాణా పెరగడంతో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు చెప్పనలవి కాకుండా ఉన్నాయి.

పాకిస్తాన్‌లో తీవ్రమైన ఆహారధాన్యాల కొరత

న్యూఢిల్లీ, జూలై 5 (యు ఎస్ ఐ)

ఈ ఆర్థిక సంవత్సరంలో పాకిస్తాన్ ప్రభుత్వం 21 లక్షల టన్నుల ఆహార దాన్యాలను దిగుమతి చేసుకోవలసి ఉండగలదని పాకిస్తాన్ టైమ్స్ పత్రిక అంచనా

ఇందులో 16 25 000 టన్నులు గోధుమ. 4 75,000 టన్నుల బియ్యం ఉంటాయి

1970-71 సంవత్సరంలో పాకిస్తాన్ పదిలక్షల టన్నులగోధుమలను దిగుమతి చేసుకొన్నది.

పశ్చిమపాకిస్తాన్‌లో అనుకోకుండా ఈ సంవత్సరం కనీవినీ ఎరుగనంతటికరువు పరిస్థితి ఏర్పడి. నీటిపారుదల సౌకర్యాల కొరత ఏర్పడటంవల్ల గోధుమపంట దెబ్బతిన్నది. పశ్చిమపంజాబ్ రాష్ట్రం ఒక్కదానిలోనే పదిలక్షల టన్నుల గోధుమల కొరత ఏర్పడే సూచనలున్నాయి.

పశ్చిమబెంగాల్‌లో కలరా ఉధృతం

న్యూఢిల్లీ, జూలై 5 (యు ఎన్ ఐ)

పశ్చిమబెంగాల్‌లో కలరావ్యాధి ఇటీవల ఎన్నడూలేనంత ఉధృతంగాఉందని తెలుస్తోంది

సాధారణంగా అత్యధికంగా కలరా వ్యాపించటం ఆగస్టునెలలో ఉపగుతూ ఉండేదనీ. కాని తసంవత్సరం ఇప్పటికే కలరావ్యాధి ఎంతో ఉధృతంగా ఉండటం ఆరోగ్యశాఖ అధికారులకు ఆందోళన కలిగిస్తున్నదనీ తెలుస్తోంది

ఈ కలరా వ్యాధి ని అరికట్టటానికి ఆరోగ్యమంత్రిత్వశాఖ అత్యవసర ప్రాతిపదికపై కార్యక్రమాలు కొనసాగిస్తున్నదనీ ఈవ్యాధి పొరుగురాష్ట్రాలకు వ్యాపించకుండేటు తగుజాగ్రతలు తీసుకుంటున్నదనీకూడా తెలియవచ్చింది

ఒక సంవత్సరకాలంలో బెంగాల్‌లో కలరావల్ల మరణించేవారి సంఖ్యకు సమానంగా గత మే నెలాఖరునుండి జూన్‌నెలాఖరువరకూ కలరావల్ల 4 100 మందిమరణించారనీ, ఈవిషయం ఎంతో ఆందోళన కలిగిస్తున్నదనీ అధికారులు నేడు ప్రకటించారు.

మెట్‌పల్లి సమితిలో ఘాసార పరిశోధనలు

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, జూలై 5

మెట్‌పల్లి సమితిలోని పోచంపాడు ప్రాజక్టు ఆయకట్టు ప్రాంతంలో రాష్ట్ర వ్యవసాయశాఖకు చెందిన సంచార భూమి పరీక్షా కేంద్రం వారు ఇటీవల ఘాసార పరీక్ష గురించి పరిశోధనలు జరిపారు.

వీరి బాటుగురోజుల మకాంలో దాదాపు 350నమూనా సర్వేలు జరిపారు.

ఈ ప్రాంతపు భూములలో నైట్రోజన్, ఫాస్ఫోరస్ పాళాతక్కువగాఉన్నాయని, అందుకుగాను రైతులు ఎకరానికి 4-5 బస్తాల సూపర్ ఫాస్ఫేట్ ఎరువును వాడాలని నేలలో ఉన్న రసాయనిక పదార్థాల పరిశీలకుడు శ్రీ ఎస్. సుందరేశ్ చెప్పారు.

పర్గిలో రైతుల శిక్షణ శిబిరం

పర్గి, జూలై 5

పర్గి పంచాయతీ సమితి బాటలో ఇటీవల మూడు రోజులపాటు రైతుల శిక్షణ శిబిరం జరిగింది నుల్రాన్‌పూర్, పర్గి, శివారెడ్డిపల్లి ప్రాంతాల రైతులకోసం ఈ శిక్షణ శిబిరం ఏర్పాటైనది. ఆధునిక వ్యవసాయ విధానాలను ఈ శిబిరం ద్వారా రైతులకు తెలియజెప్పారు.

బండమెసమ్మ జాతర నిర్వహణకు కమిటీ

హైదరాబాద్, జూలై 5

దోమలగూడలోని 'బండమైసమ్మ' దేవస్థాన కమిటి సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగినవి. శ్రీ ఎస్. విఠల్‌రావు అధ్యక్షతవహించారు.

కమిటి సభ్యుడు శ్రీహన్మంతరావు ఆకస్మిక మరణానికి సమావేశంలో సంతాపం వ్యక్తంచేసారు.

ఈ నెల 14 15 తేదీలలో జరిగే బండమైసమ్మ దేవస్థానం జాతర నిర్వహణకై ఈ క్రిందివారితో ఒక సంఘాన్ని ఏర్పాటుచేసారు.

శ్రీయుతులు ఎస్. విఠల్‌రావు (అధ్యక్షుడు) వి రామలింగం. ఎస్. వెంకయ్య జాన్‌మహ్మద్ (ఉపాధ్యక్షులు) జి.మల్లేశం వి. బాలయ్య సి కిష్టయ్య కార్యదర్శులు) దుర్గారెడ్డి, యాదగిరి ప్రతాప్‌రెడ్డి. సి. పోచయ్య (సంయుక్త కార్యదర్శులు) ఎస్. సత్యనారాయణ కోశాధికారి) ఎస్. శివరాం. సి. ఎల్లయ్య కె. సదానందం. బన్సీలాల్, రామస్వామి, ఎస్. పాండు వీరస్వామి సుబాన్ (సభ్యులు)

పశ్చిమపాకిస్తాన్ నుండి 1000 మంది వలసలు

న్యూఢిల్లీ, జూలై 5 (యు ఎన్ ఐ)

పశ్చిమపాకిస్తాన్ నుండి 1000 మంది వలసలు వచ్చినట్లు తెలుస్తోంది

వీరిలో 500 మంది ఇప్పటికే ఇక్కడ నమోదు అయ్యారు. మిగిలిన వారు ఇంకా నమోదు కావలసి ఉన్నారు.

వీరిలో 300 మంది ఇప్పటికే ఇక్కడ పనులు చేస్తున్నారు.

వీరిలో 200 మంది ఇప్పటికే ఇక్కడ పనులు చేస్తున్నారు.

వీరిలో 100 మంది ఇప్పటికే ఇక్కడ పనులు చేస్తున్నారు.

వీరిలో 50 మంది ఇప్పటికే ఇక్కడ పనులు చేస్తున్నారు.

వీరిలో 25 మంది ఇప్పటికే ఇక్కడ పనులు చేస్తున్నారు.

వీరిలో 10 మంది ఇప్పటికే ఇక్కడ పనులు చేస్తున్నారు.

వీరిలో 5 మంది ఇప్పటికే ఇక్కడ పనులు చేస్తున్నారు.

వీరిలో 2 మంది ఇప్పటికే ఇక్కడ పనులు చేస్తున్నారు.

వీరిలో 1 మంది ఇప్పటికే ఇక్కడ పనులు చేస్తున్నారు.

KALPANA
THEATRE DELUXE
6, 7, 8 తారీఖులు
ఉదయం 11-30 గంటలకు
తారాశశాంకము
(రకరకాల దృశ్యములతో)
తా: శోభనబాబు, దేవిక వాణిశ్రీ
కాంతారావు గుమ్మడి హరనాథ్

రహత్
ప్రతిరోజూ ఉదయం 10-30గం
మొదటిసారి ఉదయం ఆటలు
"శభాష్ సత్యం"
తా: కృష్ణ, రాజశ్రీ, రాజబాబు, విజయలలిత, సత్యనారాయణ

జెమినీ సమర్పించు
కల్యాణ మంటపం
మధుమూవీస్
దర్శకత్వం వి.మధుసూదనరావు
6వ సంయుక్త వారం
దీపక్ రీగల్ ప్యారడైజ్
హైదరాబాదు బేగంబజారు సికింద్రాబాదు
రోజూ 3 ఆటలు 3-00, 6-15, 9-20
దుర్గాకళామందిరు-వరంగల్

9-7-71 శుక్రవారం ఉదయం 11-00 గంటలకు విడుదల

కమత్..
పలుకకలిగికూడ పెదవికదుపలేను
మనసులోనిబాధ పైకితెలుపలేను
తప్పుకదూడండి!
మాఇలవేల్పు
దర్శకత్వం జి. వి. ఆర్. శేషగిరిరావు
సంగీతం జి. కె. వెంకటేశ్
ప్రభాత్ కాచిగూడ
అపరా లాలుదర్వాజ
రాజేశ్వర్ సికింద్రాబాదు
శుక్ర, శని, ఆదివారాలు 4 ఆటలు: ఉ: 11.00 2-30 6.15.9-30
సుందర్-ఖమ్మం
శ్రీ పద్మ పిక్చర్స్ రిలీజ్

9-7-71 శుక్రవారం ఉదయం 11-30కు గొప్ప విడుదల
"బన్నీఖాన్ టూపాలి"గా పాపులర్ నటనా నైపుణ్యాన్ని చిత్రీకరించిన చిత్రం"-హిందీయిత్ ఫిల్
అశోక్‌కుమార్ సమర్పించు కళా ఎంటర్‌ప్రైజెస్
"అధికార్"
(ఈస్ట్‌మన్‌కలర్)
దర్శకత్వం: ఎస్ ఎమ్. సాగర్ సంగీతం: ఆర్. డి బర్మన్
అశోక్‌కుమార్, నంద, దేవ్‌ముఖర్జీ, జీనత్, హెలెన్, ప్రాణ్,
అశోక్ లిబర్టీ ప్రకాష్ కల్పన
హైదరాబాద్ హైదరాబాదు హైదరాబాదు కవాడిగూడ
శుక్ర, శని, ఆదివారాలు 4 ఆటలు: 11-30, 3-00, 6-15, 9-30
అడ్వాన్సుబుకింగ్
అశోక్‌లో ఉ: 11-00 నుండి 1-00 గంట
లిబర్టీలో ఉ: 11-00 నుండి 1-00 గంట ఆటల సమయాల్లో
గుల్జార్-పురానాపూల్
ASHOK KUMAR Presents
adhikar
EASTMANCOLOR
S. M. SAGAR R. D. BURMAN S. NOOR

జూలై 9 శుక్రవారం మ॥ 12-00 గంటలకు విడుదల
మీరు అభిమానించే
సుందర్‌లాల్ నహాత సమర్పించు విజయలక్ష్మీ పిక్చర్స్ వారి
"ప్యార్ కి కహాని"
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: సుందర్‌లాల్ నహాతడాండీ
ఛాయాగ్రహణం, దర్శకత్వం: రవీనగాయిచ్
సంగీతం: రాహుల్ దేవ్‌బర్మన్
తనూజ, అమితాబ్‌బచన్, పరీదాఖాన్, అనిల్‌ధావన్
శుక్ర, శని, ఆదివారాలు రోజూ 4 ఆటలు
మ: 12-00, 3-15, 6-30 9-30
ప్లాన్లు పూర్తగుచున్నవి నిరాశ చెందవద్దు
రామకృష్ణ 35ఎమ్‌ఎమ్ ఎలూరుకండివన్
ఆపా మనోహర్ పాలిండ
సికింద్రాబాద్
SUNDERLAL NAHATA
Pyar Ki Kahani
రామకృష్ణలో ఉ: 11-00 నుండి 1-00 సా: 4-00 నుండి 7-00 గంటలు
మిగతా థియేటరలో అంతకు వేళలో అడ్వాన్సు బుకింగ్

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.

ఆకాశవాణి

బుధవారం 7-7-1971

హైదరాబాద్-ఏ

405.4 మీ (740 కిలోసై.)
62.60 మీ (4800 కిలోసై)
ఉ: 6-00- నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలో సై)
ఉ: 8-00 నుండి 9-30 వరకు
42-02 మీ (7140 కిలో సై)
ఉ: 9-45 నుండి సా: 6-15 వరకు
62.60 మీ (4800 కిలో సై)
సా: 5-30 నుండి రా: 10-35 వరకు

సంగీత 6-35 హిందీలో వార్తలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 దిపాలినాగ్ 7-45 యువవాణి 9-00 ప్రసార సమా పి

మ: 2-00 సినిమాగానే 2-10 ఉర్దూలో వార్తలు 2-20 మృగం సంగీత 2-30 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ) 2-50 మృగం సంగీత 3-00 ప్రసార సమా పి

సా: 6-30 యువవాణి 6-15 కన్నడములో కార్యక్రమము 6-45 హిందీలో వార్తలు 9-00 సినిమాగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన, ప్రసార సమా పి

విశాఖపట్నం

322.6 మీ (930 కిలో సై)
సా: 6-30 నుండి రా: 10-35 వరకు

విజయవాడ

357.1 (840 కి.సై)

కడప

(333.3 మీ 900 కిలో సై)
సా: 5-30 నుండి రా: 10-35 వరకు

ఉ: 6-00 వందేమాతరం, 6-10 భక్తిరంజని 6-40 గ్రంథసాహెబ్ పఠనం శబ్ద పటనం 7-00 తెలుగులో వార్తలు 7-15 జ్యోతిష్ పటాచార్య 7-45 చిత్ర సీమ 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగములో వార్తలు 8-30 శంకుతలా చెల్లప్ప: గాత్రం 9-00 వాతావరణ మూచన. ప్రసార సమా పి

ఉ: 11-45 ఉన్నత పాఠశాలకు 12-05 చిత్రసీమ 12-20 హిందీ పాఠం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళాసమాజం 1-30 ఆంగ్లంలో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసార సమా పి

సా: 5-30 విజయవాడ వలె 5-35 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్. కడపలు మాత్రమే) 6-25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం 6-30 గ్రామసీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 అభిప్రాయవేదిక 7-30 చిత్రసీమ 7-45 నాటిక 8-15 జానపదగేయాలు 8-30 విరామ సంగీతం 8-45 శకుంతలా చెల్లప్ప; గాత్రం 8-45 హిందీలో వార్తలు (కడపమాత్రమే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 చిత్ర సీమ 9-45 నడుస్తున్న చరిత్ర 10-00 జ్యోతిష్ పటాచార్య 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణమూచన, జనగణమన. ప్రసార సమా పి.

హైదరాబాద్-బి

317.4 మీ (1380 కిలో సై)
6-00 వందేమాతరం 6-10 భక్తి

సంగీత 6-35 హిందీలో వార్తలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 దిపాలినాగ్ 7-45 యువవాణి 9-00 ప్రసార సమా పి

మ: 2-00 సినిమాగానే 2-10 ఉర్దూలో వార్తలు 2-20 మృగం సంగీత 2-30 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ) 2-50 మృగం సంగీత 3-00 ప్రసార సమా పి

సా: 6-30 యువవాణి 6-15 కన్నడములో కార్యక్రమము 6-45 హిందీలో వార్తలు 9-00 సినిమాగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన, ప్రసార సమా పి

విజయవాడ

357.1 (840 కి.సై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)
ఉ: 6-00 నుండి 9-00 వరకు
మ: 11-45 నుండి 2-30 వరకు

ఉ: 6-00 వందేమాతరం, ఉషోదయం. ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాకు ముఖాపరి 6-50 పొలంపనులు 7-00 తెలుగులో వార్తలు 7-15 అలంకోటీశ్వరరావు గోటు వాద్యం, 7-45 హిందీపాఠము 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 హైదరాబాద్‌పలె 9-00 ప్రసార సమా పి

మ: 11-45 ఉన్నత పాఠశాలకు 12-05 చిత్రతరంగిణి 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 వనితా వంటలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-01 ఎన్, అన్నామలై నాయకర్: గాత్రం 2-30 ప్రసార సమా పి.

సా: 5-30 మద్దులపల్లిలక్ష్మీనరసింహశాస్త్రి: గాత్రం 5-35 సినిమా పాటలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 6-15 లలిత సంగీతం ఓ. ఎమ్. గోపాలరావు 6-20 వ్యవసాయదారులకు వార్తాప్రసారం: 6-30 మధువన్ 6-45 తెలుగుబాట 7-00 తెలుగులో వార్తలు 7-15 వంటసీమలు 8-15 యువభారతి 8-45 హిందీలో వార్తలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 పుస్తకసమీక్ష 9-45 లలిత సంగీతం 10-00 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి: గాత్రం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసార సమా పి.

Prabhat
రోజూ ఉదయం 11-30 ఆట
పిడుగు రాముడు
(కొత్తపిందీ)
ఎన్. టి. రామారావు, ఎల్ విజయలక్ష్మి జాజిశ్రీ, రాజశ్రీ, పద్మనాభం, రాజబాబు

సుదర్శన్
(ఎయిర్‌కూల్డ్)
6వతేది మంగళవారం నుండి 8వతేది గురువారం వరకు
రోజూ ఉదయం 11-30 ఆట
కన్నకొడుకు
అంగయ్య, కృష్ణకుమారి దేవిక, రామకృష్ణ

కమల్-హైద్రాబాద్
6, 7, 8 తారీఖులు
ఉదయం 11-15 గం.
"శభాష్ సత్యం"
తా: కృష్ణ, రాజశ్రీ, రాజబాబు, విజయలలిత, సత్యనారాయణ

అప్సర
బాల్‌దర్వాజ హైదరాబాద్
6, 7, 8 తారీఖులు
ప్రతిరోజూ ఉదయం 11-30 గం
"శభాష్ సత్యం"
తా: కృష్ణ, రాజశ్రీ రాజబాబు, విజయలలిత, సత్యనారాయణ